AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 209 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 09-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



భారత్ ఎవరికీ సారీ చెప్పదు.. ఎంపీ శశిథరూర్




నేడే ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఫలితం వెల్లడయ్యేది కూడా నేడే !

## జపాన్ ప్రధాని పదవికి రాజీనామా చేయనున్న షిగేరు ఇషిబా

ఇటీవల ఎన్నికల్లో పార్లమెంటు ఎగువసభలో మెజారిటీ కోల్పోయిన అధికార పార్టీ

పార్టీలోని కొన్ని వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి

2024 అక్టోబరులో ప్రధానిగా బాధ్యతల స్వీకరణ



జపాన్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. దేశ ప్రధానమంత్రి షిగెరు ఇషిబా తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్టు మిగతా 2లో

## ట్రంప్, జిన్‌పింగ్‌ల భేటీకి రంగం సిద్ధం?

అక్టోబర్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దక్షిణ కొరియా పర్యటన

ఏపీఈసీ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి అవకాశం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య మరో కీలక భేటీకి రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో దక్షిణ కొరియాలో జరగనున్న మిగతా 2లో

## చంద్రబాబుకు న్యాయస్థానాలంటే లెక్కలేదు



- చంద్రబాబుకు కోర్టులంటే లెక్కలేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు.
- కోర్టు ఆర్డర్స్‌ను కూడా జైలు అధికారులు పట్టించుకోరా? అంటూ ప్రశ్నించారు.
- 1989 నుండి రాజకీయాల్లో ఉన్నానని.. ఇంత దారుణమైన ఘటన ఇప్పటివరకు చూడలేదన్నారు.

విజయవాడ: చంద్రబాబుకు కోర్టులంటే లెక్కలేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. మిగతా 2లో

కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహణ

రాష్ట్రంలో 77 వేల టన్నులకు పైగా నిల్వలు

త్వరలో రాష్ట్రానికి మరో 56 వేల టన్నులు

క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఆదేశం

ఏ పరిశ్రమకైనా.. వ్యాపారానికైనా విశ్వసనీయతే ముఖ్యమన్న చంద్రబాబు

సమీప భవిష్యత్తులో అమరావతి- హైదరాబాద్- బెంగుళూరు- చెన్నై అతిపెద్ద కారిడార్‌గా మారుతుందన్న సీఎం చంద్రబాబు

యువ పారిశ్రామిక వేత్తలు కొత్త రంగాల్లోకి అడుగుపెట్టి సత్తా చాటాలని పిలుపు

పరిశ్రమల ద్వారా సంపద సృష్టించి సమాజానికి సేవలందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

భారత్‌లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు.

తన క్యాంపు కార్యాలయంలో ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన యువ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు.

## అంతర్జాతీయ బ్రాండ్‌గా మన ఉత్పత్తులు తయారు కావాలి

**సమాజానికి సంపద సృష్టించి సేవలందించండి**

**యువ పారిశ్రామిక వేత్తలతో ఏపీ సీఎం చంద్రబాబు మాటా మంతి**

**ఎరువుల పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష**

పరిశ్రమల ద్వారా సంపద సృష్టించి సమాజానికి సేవలందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. భారత్‌లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని మిగతా 2లో



## జగన్ పాలనలో ఏపీకి తీరని నష్టం



- జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దు చేయగా, చంద్రబాబు మానవత్వంతో పునరుద్ధరించారని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా, జగన్ ఐదేళ్ల పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 2లో

ఏపీ

## అమెరికా-ఇరాక్ యుద్ధం వల్లే కొరత !



- అమెరికా-ఇరాక్ యుద్ధం వల్లే కొరత అని పేర్కొన్నారు మంత్రి తుమ్మల.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు.
- తెలంగాణలో యూరియా కొరతపై మంత్రి తుమ్మల స్పందించారు.
- అమెరికా ఇరాక్ యుద్ధం వల్ల రెడ్ సీ మూసివేశారన్నారు.

అమెరికా-ఇరాక్ యుద్ధం వల్లే కొరత అని పేర్కొన్నారు మంత్రి తుమ్మల. మిగతా 2లో

### మహేశ్ ఆత్మహత్య అత్యంత బాధాకరం..

## ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

కేసీఆర్ తెలంగాణ విజన్ వల్లే.. గత పదేళ్ల స్వర్ణయుగం

ములుగు మున్సిపాలిటీ కార్మికుడు మహేష్ ఆత్మహత్య చేసుకోవడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

"ఐదు నెలలుగా జీతాలు అందక ములుగు మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికుడు మహేష్ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని.. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు.



ములుగు మున్సిపాలిటీ కార్మికుడు మహేష్ ఆత్మహత్య చేసుకోవడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. "ఐదు నెలలుగా జీతాలు అందక ములుగు మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికుడు మహేష్ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని.. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు. కార్మికులకు కనీస నెలనెలా జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిని తెచ్చినందుకు ముఖ్యమంత్రి, మంత్రి క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.అలాగే ములుగు నియోజకవర్గంలో మిగతా 2లో

ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డికి ఆల్ ఇండియా మజ్లిస్-ఏ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) మద్దతు తెలిపింది.

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారని పార్టీ చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు.

సహచర హైదరాబాదీ, న్యాయనిపుణులు సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలుపుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అంటూ ఓవైసీ నిన్న ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఈ సందర్భంగా అసదుద్దీన్ ఓవైసీ మద్దతుకి సీఎం రేవంత్ రెడ్డి థ్యాంక్స్ చెప్పారు.

జాతీయ ప్రయోజనాల ఉమ్మడి ఉద్దేశంతో జస్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలిపినందుకు అసదుద్దీన్ ఓవైసీకి ధన్యవాదాలు అంటూ సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ లో పోస్ట్ చేశారు

### అసదుద్దీన్ ఓవైసీ థ్యాంక్స్ చెప్పిన

## సీఎం రేవంత్ రెడ్డి

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు**

**మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ**

**ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం**



రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డికి ఆల్ ఇండియా మజ్లిస్-ఏ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) మద్దతు తెలిపింది. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి మిగతా 2లో

## చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేయాలి



- ప్రాచీన తెలుగుహోదా ఫలాలు భవిష్యత్తు తరాలకు అందించాలి
- ఆధునిక అవసరాలకు అనుగుణంగా భాషను మన పద్ధతుల్లో అన్వయించుకోవాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

## ఏపీకి సినిమా పరిశ్రమ తరలిరావాలి

**తక్కువ శాతం షూటింగ్‌లు ఏపీలోనే జరుగుతున్నాయి**

తెలుగు సినిమా పరిశ్రమకు వచ్చే ఆదాయంలో 60 శాతం ఏపీ నుండే నన్న మంత్రి కందుల దుర్గేశ్

నవంబర్ నెలలో రాజమండ్రిలో నంది నాటకోత్సవాలు నిర్వహిస్తామన్న మంత్రి దుర్గేశ్



రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన అవసరం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. సీనియర్ రాజకీయ నాయకులు హరిరామ జోగయ్య నేతృత్వంలో జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ ఆధ్వర్యంలో పాలకొల్లులో జరుగుతున్న 4వ లఘు చిత్రాల పోటీల్లో మిగతా 2లో

### అందుకే వైద్యరంగాన్ని

## ప్రైవేటీకరణ చేస్తున్నారు

**కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దురదృష్టకరం**

కూటమి ప్రభుత్వం వైద్య రంగాన్ని ప్రైవేటీకరణ చేయడంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు.

దేశంలో ఎక్కడా వైద్యాన్ని ప్రైవేట్‌కు అప్పగించలేదని, కేవలం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే వైద్య రంగాన్ని ప్రైవేటుకు అప్పగించి అక్రమాలకు పాల్పడేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.



కూటమి ప్రభుత్వం వైద్య రంగాన్ని ప్రైవేటీకరణ చేయడంపై మాజీ మంత్రి, మిగతా 2లో

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గాజుల రంతుజానిని ఘనంగా సన్మానించిన మన్నేటి



**ఉదయగిరి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన ఉదయగిరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గాజుల రంతుజానిని ఘనంగా సన్మానించడం జరిగింది మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ గాజుల రంతుజా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు పొందుకోవడం ఎంతో ఆనందదాయకమని ఉపాధ్యాయులు రంతుజా మంచి మనసు కలవాడు అని పేద పిల్లల పట్ల శ్రద్ధ వహించి చక్కగా చదువు చెప్తారని ఆయన ప్రతిమను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుని గా గుర్తించినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మున్నా ప్రసాదు నారాయణరెడ్డి అంకయ్య గంగాధర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## యూరియా విషయంలో వైసీపీ విషప్రచారం చేస్తుంది

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర



**నాతవరం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో యూరియా దొరకడం లేదని వైసీపీ విష ప్రచారం చేస్తుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. సోమవారం నాతవరంలో రైతులతో ప్రత్యేక సమావేశమయ్యారు. వైసీపీ హయాంలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే తనన ప్రతిపక్ష నేత చేయలేదన్న నిజాన్ని గ్రహించలేని స్థితిలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా యూరియాను అమ్ముకు వారని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ రేటుకే యూరియా అందుతుంటే జగన్ కు కనిపించకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో యూరియా కొరత లేదని, యూరియా కొరత ఉందంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంను ఎవరు నమ్మవద్దని, రైతులందరికి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాయకులు పోలుపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డ్స్ పంపిణీ.



**జి.మాడుగుల, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల ఎంపీపీ అప్పలరాజు సమక్షంలో సోమవారం వాకపలి గ్రామంలో స్మార్ట్ కార్డ్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న స్మార్ట్ కార్డ్స్ లను సంబంధిత అధికారుల కోరిక మేరకు ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.సుమారు ఎండువందల కుటుంబాలకు ఈ కార్డ్సపంపిని చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తల్లే సూరిబాబు,తెదేపా నాయకులు చిరంజీవి, వి ఆర్ ఓ తదితరులు పాల్గొన్నారు

## జనార్ధన స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ తనిఖీలు.





**ఆలమూరు,సెప్టెంబర్ 8(అఖండ భూమి న్యూస్):**మండల కేంద్రం ఆలమూరులో శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, వెండి బంగారు ఆభరణాల తనిఖీదారు విళ్ళ పల్లంరాజు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ప్రతి మూడేళ్లకోసారి స్వామివారి ఆభరణాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంతో పాటు శ్రీ పార్వతీ,భట్టివిక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం ఆభరణాలను సైతం ఆయన తనిఖీ చేశారు. ఆభరణాలన్నీ నూటికి నూరు శాతం క్వాలిటీ మరియు క్వాంటిటీలో లెక్కలకు సరిపడా ఉన్నాయని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, ఈవో నరేంద్ర కుమార్, అర్చక స్వాములు పాల్గొన్నారు.

## పుల్లలచెరువులో మెడికల్ క్యాంపు

సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శ్రీనాథ్ తెలిపారు.



**పుల్లలచెరువు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుల్లలచెరువు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ అన్నారు. పుల్లలచెరువులోని కమ్మవారిపల్లిలో సోమవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. 100 మంది కి పైగా రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా పుల్లల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనాథ్ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు శ్రీనాథ్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తుంటాయని అందులో ముఖ్యంగా దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటివి వస్తుంటాయని దోమలు లేకుండా చూసుకుంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని అందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వను ఉంచకూడదు అని రాత్రులు దోమతెరలు వాడాలని దోమలు కుట్టకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే ఆహారం కలుషితం కావడం వలన టైఫాయిడ్ కలరా, పెంపుడు జంతువుల వలన కలిగే అనారోగ్యం వంటి వాటి పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆయన కోరారు. పుల్లల చెరువు ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరు కూడా జ్వరం వచ్చిన లేక అనారోగ్యం కలిగిన వైద్యశాలను సంప్రదించి ఉచితంగా రక్త పరీక్షలు, వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు.

## అక్రమ కట్టడాలపై ఆగ్రహం ఎస్డీసీ కార్యాలయ ముట్టడికి ఆదివాసుల పిలుపు



**అడ్డతీగల, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఆదివాసి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని నాన్ ట్రైబల్స్ నిర్మిస్తున్న కొత్త వ్యాపార సముదాయాలు, ఇప్పటికే %ూ=% కేసులు కొనసాగుతున్న భూములపై జరుగుతున్న కట్టడాలను పరిశీలించిన బృందం తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, "ప్రభుత్వం, న్యాయస్థానాలు, జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా కూడా అడ్డతీగల మండలంలో అక్రమ కట్టడాలు ఆగడం లేదు. 1/70 చట్టాన్ని బేఖాతరు చేస్తూ నాన్ ట్రైబల్స్ విచ్చలవిడిగా వ్యాపార సముదాయాలు కట్టడాలు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చి జేబులు నింపుకోవడమే తతంగమైపోయింది" అని మండిపడ్డారు. అదే విధంగా, ఇప్పటికే %ూ=% కేసులు కొనసాగుతున్న భూములపై కూడా నిర్మాణాలు ఆగకపోవడం, అధికారుల నిర్లక్ష్య ధోరణిని స్పష్టంగా చూపుతోందని ఆయన ఆరోపించారు. "స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (%ూ=%) కేసులు ఉన్నా కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇకపై మౌనం వహించము. త్వరలోనే రంపచోడవరం ఎస్డీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అని హెచ్చరించారు. "1/70 చట్టం నాన్ ట్రైబల్స్‌కి చుట్టముగా, అధికారులకు జేబులు నింపుకునే వరంగా మారిపోయింది. చట్టాన్ని ఉల్లంఘించే నాన్ ట్రైబల్స్‌పైనా, చట్టాన్ని అమలు చేయని అధికారులపైనా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాం" అని కుంజ శ్రీను స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ పీఠప్రసాద్ సహా పలువురు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## నర్సిపూడి గ్రామ అభివృద్ధికి అధికారులకు వినతి పత్రాలు అందజేత



**ఆలమూరు,సెప్టెంబర్ 8(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు మండలంలోని నర్సిపూడి గ్రామం మధ్యలో ఉండే చెరువులో గ్రామ ప్రజలందరి కోరిక మేరకు మహా శివలింగం వారధి ఏర్పాటు చేయడానికి గ్రామ ప్రజల సంతకాల సేకరణతో వినతి పత్రాలు సంబంధిత అధికారులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామం మధ్యలో ఉండే చెరువులో పూర్వీకులు మంచినీరు త్రాగుటకు ఈ చెరువు నుండి మంచినీరు తీసుకెళ్లేవారు.ఈ చెరువు కాలక్రమేణ త్రాగునీటి అవసరం లేకపోవడంతో గ్రామంలో ఉండే గ్రామ ప్రజలు హిందూ సాంప్రదాయ ప్రకారం కార్తీకమాసంలో అనేకమంది గ్రామ ప్రజలు కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు మరియు కార్తీక మాస స్నానాలు,దీపాల కార్యక్రమాలు చేసుకుంటు వస్తున్నారు. గ్రామంలో హిందువులు ఎవరైనా మరణించి దహన సంస్కారాలు చేసుకుని ఈ చెరువులో పుణ్య స్నానాలు ఆచరించి పుణ్యవతి పూజా కార్యక్రమాలు చేసుకోవడం కొన్ని తరాల నుండి ఆచారంగా వస్తుంది.హిందూ సాంప్రదాయ ప్రకారం స్నానమాచరించిన తర్వాత మాహశివుని దర్శించుకుని విభూది నుదుటన పెట్టుకొని ఇంటికి వెళ్ళాలి.ఈస్నానాల రేవుకు చేర్చి ఈ మధ్యకాలంలో స్త్రీలకు ప్రత్యేకంగా బట్టలు మార్చుకొనుటకు చిన్న గది కూడ ఏర్పాటు చేశారు. నర్సిపూడి గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ చెరువులో లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయం ఉన్నప్పటికీ ఆలయ దక్షిణ భాగం వైపు మహా శివలింగం మరియు వారది నిర్మించుటకు అనుమతులు ఇవ్వాలని సోమవారం ఉదయం 10 గంటలకు నర్సిపూడి గ్రామపంచాయతీ వద్దకు భారీ ఎత్తున గ్రామ ప్రజలు చేరుకుని కార్యదర్శి దేవి శబరికి వినతి పత్రం అందజేశారు.అనంతరం మండల రెవెన్యూ అధికారి ప్రకాష్ బాబు,మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఏ రాజుకు కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందుబాటులో లేకపోవడం వల్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు ఆకుల రామకృష్ణలకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నర్సిపూడి గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు రాయుడు వెంకటస్వామి(బాబ్జి) మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల అందరి సహాయ సహకారాలు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే శిరీష దేవి



నిత్యావసర సరుకులు నగదు సాయం, భవిష్యత్తులో ప్రభుత్వపరమైన సహాయం హామీ



**రంపచోడవరం, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం అగ్నిప్రమాదాలు, అనుకోని మరణాలు వంటి విపత్తుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీష దేవి విజయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. సోమవారం ఆమె చీడిపాలెం, నిమ్మలపాలెం, ఇసుకపట్ల గ్రామాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఇటీవల అగ్నిప్రమాదంలో గృహాలు పూర్తిగా కాలిపోయిన మడకం సూర్యకుమారి, బలిజ నాగిరెడ్డి కుటుంబాలను ఆమె స్వయంగా పరామర్శించారు. వారికి బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా, పక్కా గృహాలు త్వరగా మంజూరు చేయాలని గృహ నిర్మాణశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు కూడా సూచించారు. ఇసుకపట్ల గ్రామంలో మృతి చెందిన విద్యార్థి విండెల వారి తల్లిదండ్రులు సత్తిబాబు, బాపనమ్మలకు జీవనోపాధి కోసం ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించేందుకు ప్రభుత్వ స్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మారేడుమిల్లి మండలంలో ఇటీవల మృతి చెందిన విద్యార్థిని చెదల దివ్యతేజ కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ ప్రతీ కుటుంబానికి రూ.25,000/-ల చొప్పున నగదు సాయం చేశారు. భవిష్యత్తులో కుటుంబాల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు ప్రజాప్రతినిధులు అండగా ఉండాలి. బాధితులను అన్ని విధాలా ఆదుకోవడం నా బాధ్యత" అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్, ఎస్టీ కమిషన్ మెంబర్ జి. సునీత, %ూవీజ% వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, తహసీల్దార్ బాలాజీ, గృహ నిర్మాణశాఖ అధికారి సత్యనారాయణతో పాటు అనేక మంది నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు భూ కుంభకోణం : దోషులపై ఎందుకు చర్యలు లేవు?



**రంపచోడవరం, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పోలవరం ప్రాజెక్టు భూముల కుంభకోణంలో నేరాలకు పాల్పడిన దళారులు, ప్రభుత్వ అధికారులు ఇప్పటికీ శిక్షించబడకపోవడంపై జిల్లా ఆదివాసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెదుళ్ళ లచ్చిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కేసులో నిందితులు జైలుకెళ్ళి మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ చార్జిషీట్లు వేయకపోవడం వెనుక దాగి ఉన్న నిజాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ పోలవరం ముంపు ప్రాంత గిరిజన కుటుంబాల భూములను మోసపూరితంగా దొంగ పట్టాలపై స్వాధీనం చేసుకున్న దళారులపై, అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు జరగకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అప్పటి ఏఎస్పీ కృష్ణకాంత్ పటేల్ సమక్షంలో జరిగిన దర్యాప్తు నివేదికను, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పర్యవేక్షణలో రూపొందించిన సీసీటీవీ ఆధారాలతో కూడిన నివేదికను చార్జిషీట్లలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. అలాగే ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, బ్యాంకు లావాదేవీల రికార్డులు, దేవీపట్నం ఎమ్మార్వో విచారణ రిపోర్టులు, అప్పటి ఎమ్మార్వో ఇచ్చిన డ్యూటీ సర్టిఫికేట్లు, కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ ఆదిత్య తీసుకున్న చర్యలపై పంపిన ఆర్డర్ కాపీలు, దళారుల ఇళ్ల వద్ద బయటపడ్డ రెవెన్యూ రికార్డులు, స్టాంపులు అన్నింటినీ చార్జిషీట్లలో భాగం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లచ్చిరెడ్డి పేర్కొన్నదేమిటంటే ఏగత ప్రభుత్వ హయాంలో పోలీసు, రెవెన్యూ అధికారులు కొందరు భారీగా లంచాలు స్వీకరించారని, ముఖ్యంగా దండంగి గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి లంచం తీసుకుని స్టేషన్ బెయిల్‌పై వదిలిపెట్టారని అన్నారు. గుబ్బలంపాలెం భూ కుంభకోణం సహా పోలవరం ముంపులోని 44 గ్రామాల గిరిజన భూముల మోసానికి సంబంధించి కేంద్ర సంస్థలు ఈడి, సిబిఐ విచారణ జరపాలని ఇప్పటికే ప్రభుత్వం రాసిందని గుర్తు చేశారు. "పోలవరం భూ కుంభకోణం విచారణ జరిగితే, మద్యం కుంభకోణంలో బయటపడ్డ ముడుపుల కంటే కూడా పెద్ద అవినీతి వెలుగులోకి వస్తుంది" అని ఆయన ధ్వజమెత్తారు. అవసరమైతే ఐటిడిఏ కార్యాలయాన్ని ముట్టడించడానికి సిద్ధం అని కూడా లచ్చిరెడ్డి హెచ్చరించారు.

## రంపచోడవరంలో చిరకాల డ్రైనేజీ సమస్యకు తెరదింపు ఐటీడీఏ ప్రత్యేక చర్యలు



**రంపచోడవరం, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ప్రజలను ఎన్నో దశాబ్దాలుగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించబోతోంది. స్థానిక ప్రజల కోరికలను పరిగణనలోకి తీసుకున్న ఐటీడీఏ అధికారులు, పట్టణంలో ఆధునిక సీసీ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు భారీ నిధులను కేటాయించారు. శనివారం రాత్రి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, "మారేడుమిల్లి వెళ్లే రహదారి నుండి దేవీపట్నం అంబేద్కర్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సీసీ డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.60 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ పనులు పూర్తయిన తర్వాత పట్టణంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది" అని తెలిపారు. అలాగే, రంపచోడవరం ప్రధాన రహదారి విస్తరణలో షాపులు కోల్పోయిన గిరిజన వ్యాపారులకు ప్రత్యామ్నాయ షాపులు ఏర్పాటు చేయడం గురించి ఉన్నతాధికారులతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆయన వెల్లడించారు.

**సాగునీటి విస్తరణ:** గిరిజన రైతుల సంక్షేమానికి స్పెషల్ మైనర్ ఇరిగేషన్ పథకం కింద ఇప్పటికే 11 వర్కులు మంజూరు చేయబడ్డాయి. వీటితో కలిపి మొత్తం 4,600 ఎకరాలకు సాగునీరు అందే విధంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. 11 వర్కుల్లో 8 వర్కులు పూర్తి కావడంతో 3,500 ఎకరాలకు సాగునీరు చేరింది. మిగిలిన 3 వర్కులు కూడా త్వరలో పూర్తవుతాయి. దీంతో మరో 1,100 ఎకరాలకు నీటి సదుపాయం కలుగనుంది.

అదనంగా, 3.90 కోట్ల రూపాయలతో 18 కొత్త వర్కుల ప్రతిపాదనలు పంపినట్లు ప్రాజెక్టు అధికారి వెల్లడించారు. వీటి ద్వారా 6,640 ఎకరాలకు సాగునీరు చేరే అవకాశం ఉందని చెప్పారు. ప్రజల ఆశలు నెరవేరనున్నాయా? రంపచోడవరం పట్టణంలో మురుగునీటి సమస్య చాలా కాలంగా ప్రజలను ఇబ్బంది పెట్టింది. వర్షాకాలంలో నీరు నిలిచి దుర్వాసనలు, వ్యాధులు వ్యాప్తి చెందుతుండడంతో పౌరులు ఎన్నిసార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఐటీడీఏ నుంచి మంజూరైన ఈ నిధులు నిజంగా పనులు పూర్తి అయ్యే దశలోకి వస్తే పట్టణ ప్రజలకు ఉపశమనం కలగనుంది.

## పాడి రైతులకు ఎర్ర జొన్న విత్తనాలు పంపిణీ

పంపిణీ చేసిన యువ నాయకులు మారినేని రామకృష్ణ



**వరికుంటపాడు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ ప్రోత్సహించుటకు అవసరమైనటువంటి పశుగ్రాసం అందించడానికి ప్రభుత్వం రాయితీపై ఎర్ర జొన్నలు అందిస్తుందని యువ నాయకులు మారినేని రామకృష్ణ అన్నారు.అందులో భాగంగానే స్థానిక పశు వైద్య సహాయ అధికారి లోకసాని వినోద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ చేతుల మీదగా పాడి రైతులకు పశుగ్రాస రాయితీ విత్తనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహాయ సహకారాలతో పాడి రైతులను ఆదుకొనుటకు ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని అందులో ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా మినీగోకులం ద్వారా పాడి రైతులకు షెడ్లు నిర్మాణం రాయితీపై సూపర్ నేపియర్ గడ్డి పెంపకం,పశువులు,మేకలు,గొర్రెలు నీళ్లు తాగటానికి నీటి తొట్లు నిర్మాణం,మేకలకు,గొర్రెలకు పశువులకు ఉచితంగా వ్యాక్సిన్, మందులు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేణు, రాంప్రసాద్,నరసింహారావు మల్లంపాటి వెంకటకృష్ణ ,రైతులు పాల్గొన్నారు.

## యూరియా డిఎపి కొరత లేకుండా రైతులకు అందించాలని

తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు



**త్రిపురాంతకం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ త్రిపురాంతకం మండల కమిటీ రాష్ట్రంలో యూరియా డి ఏ పి కొరత వల్ల రైతులు అల్లాడిపోతున్నారు పంట పండితే లాభం తర్వాత సంగతి మందులు కొనాలంటే ఇబ్బంది పడే పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని ఈతరుణంలో కొందరు దళారులు యూరియా తోపాటు ఎరువుల నిలువలను ఉంచి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు మండల వ్యవసాయ అధికారి దళారులకు ఏమాత్రం చోటివ్వకుండా నేరుగా రైతు సహాయక కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన ఎరువులు అన్ని అందించి దళారీల బారిన పడకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకుని సకాలంలో రైతులకు కావలసిన ఎరువులను అందించి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఐ రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలియజేస్తూ త్రిపురాంతకం మండల తాసిల్దార్ చీరాల కృష్ణమోహన్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల సిపిఐ కార్యదర్శి దాసరి మల్లికార్జున ఏఐటీయూసీ నాయకులు వైట్ ఆంజనేయులు పట్టణ కార్యదర్శి షేక్ ఖాసిం షేక్ దాదాసాహెబ్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# మూడు నెలలు అందని ఉపాధి హామీ కూలీలు వేతనాలు

ఉపాధి హామీ కూలీలు విలవిల పట్టించుకోని అధికారులు



**దేవనకొండ సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రెక్కాడితే కానీ డొక్కాడని కూలీలకు ఏకంగా మూడు నెలల నుండి ఉపాధి హామీ పథకం బిల్లులు రాకపోవడంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కూలీలకు వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు ఎన్ని ప్రభుత్వాలు మారినా ఉపాధి కూలీలు రాతలు మారడం లేదు మండలంలోని వ్యవసాయ కూలీలు ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లారు ఒకపక్క ప్రభుత్వం వలసల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళొద్దని గ్రామంలోనే కూలీలకు జీవనోపాధి కోసం ఉపాధి హామీ పనులు కల్పిస్తామని తెలపడంతో కూలీలు స్థానికంగా ఉపాధి హామీ కల్పిస్తామని తెలపడంతో ఉపాధి పనులకు వెళ్లారు అయితే ఏకంగా మూడు నెలలు నుండి వేతనాలు జమ అవ్వకపోవడంతో తాము ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్కరోజు జీతం ఆలస్యమైతే రోడ్లపైకి ఎక్కి ఆందోళన చేస్తారు అయితే మూడు నెలల నుండి వేతనాలు అందకపోవడం ఏంటని కూలీలు కన్నీటితో తమ ఆవేదన వెలగక్కారు ఈనెబద్దంలో కూలీలు ఉపాధి హామీ పనులకు పనిచేయడానికి రాకపోవడంతో ప్రస్తుతం చేపడుతున్న పండ్ల మొక్కలు పెంపకం కూడా నత్తనడకగా సాగుతుంది ఏ రోజు ఆ రోజు కూలి అందకపోవడంతో వారి కుటుంబం పోషణ గడవడం కష్టంగా మారింది పోలేలకు వేతనాలు అందకడంతో వారి పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం తీసుకొని వచ్చి రెండు దశాబ్దాలు గడిచిన వలసలు మాత్రం తగ్గలేకపోవడం విశేషం ఏ లక్ష్యంతో అయితే అప్పటి ప్రభుత్వం కూలీలకు స్థానికంగా ఉపాధి కల్పించి వలసలు నివారించే ఉద్దేశంతో కూలీలకు స్థానికంగా ఉపాధి కల్పించి వలసలు నివారించే ఉద్దేశంతో నీ పథకం తీసుకొస్తే రాను రాను ఆటెక్కి పోతుందని కూలీలు విమర్శిస్తున్నారు ఏ పథకమైన కచ్చితంగా అమలు జరిగితే అది ప్రజాధరణ పొంది ప్రభుత్వాలను కూడా పథకం వైపు తలవ్య పరిస్థితి తీసుకొని వస్తుంది కానీ ప్రభుత్వం జరుగుతున్న ఉపాధి హామీ పథకం తీరు భవిష్యత్తులో మరింత నిర్వీర్యం విధంగా కల్పిస్తుందని పలువురు మేధావులు కూలీలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు ఈ పథకాన్ని పారదర్శకతకు దూరం చేసి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత వైసిపి ప్రభుత్వం కూలీలకు వేతనాలు సహకాలంలో చెల్లించకపోవడంతో అప్పటి టిడిపి నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి విషయం అందరికి తెలిసిందే అయితే ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగే కూలీలకు వేతనాలు సహకాలంలో అందించకపోవడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి కూలీలకు వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గంజాయి పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం శభాష్





## అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి "పోట్టిక సత్యనారాయణ"

**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మన్యంలోమహమ్మారి గంజాయి పై రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం అభినందనీయమని అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. గంజాయి తో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనే సదుద్దేశంతో మన్యంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వము, అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యలు అందరూ హర్షించదగ్గ విషయమని అయితే ఎప్పుడో 10 ,15 సంవత్సరాలు క్రితం గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులపై నేడు అకారణంగా వారిపై కేసులు నమోదు చేయడం సమంజసం కాదన్నారు. ఈ విధంగా ప్రభుత్వం వ్యవహరించడంతో అనేకమంది. నిరుపేద గిరిజనులు జైల్లో మగ్గుతున్నారని వారికి కనీసం బెయిల్ పెట్టె ఆర్థిక స్తోమత కూడా ఆ కుటుంబాలకు లేకపోవడంతో వందలాదిమంది గిరిజన యువత జైలులో ఉన్నారని తెలిపారు. వేలాది కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న గంజాయి పై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వెన్నుదన్నుగా నిలుస్తుందని అన్నారు .అయితే అభం శుభం తెలియని కొంతమంది యువకులను గంజాయి కేసులు పేరుతో వేధించడం సమన్యాసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవంగా గంజాయి తో సంబంధం ఉన్న వ్యక్తులను కేసులు పెట్టి జైల్లో పెట్టిన పర్వాలేదు కానీ అన్యం పుణ్యం తెలియని ఎప్పుడో తెలిసి తెలియక చేసిన పాపానికి నేడు అనేకమంది యువకులు బలవుతున్నారని అన్నారు. ఇప్పటివరకు గిరిజన ప్రాంతంలో గంజాయిలో పట్టుబడిన యువకులు పొట్టకూటికోసం గంజాయి మోసుకు వెళ్తూ, రహదారులు చూపిన పాపానికి బలైపోయిన యువకులే అధిక శాతం మంది ఉన్నారని అన్నారు. ప్రభుత్వము గిరిజన ప్రాంతంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు గిరిజన ప్రాంతంలో యువతను చైతన్యం చేయడం వ్యవసాయ రైతాంగానికి ప్రత్యామ్నాయ పంటలు కు విత్తనాలు వంటివి సరఫరా చేయడం మంచి పరిణామమే అని అన్నారు అదేవిధంగా కొన్ని గిరిజన ప్రాంతాల్లో గిరిజనులే స్వచ్ఛందంగా రోడ్లపైకి తరలివచ్చి గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూ ర్యాలీలు, కూడా చేపట్టిన సంఘటనలు అనేక చోట్ల జరుగుతున్నాయన్నారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం వాస్తవంగా గంజాయితో సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు చేపట్టి ఎప్పుడో కేసుల్లో ఉన్న పాపానికి ఇప్పుడు అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం సమంజసం కాదని పోట్టిక సత్యనారాయణ హితవు పలికారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పలితమే ప్రజలందరికీ భూమి

సిపిఎం కేంద్ర నాయకులు తమ్మినేని....









**రంగారెడ్డి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నాటి నైజాం నవాబ్, విస్నూర్ రామచంద్రారెడ్డి గుండాల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితమే దేశంలో భూ సంస్కరణలకు నాంది పలికిందని సిపిఎం కేంద్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లాలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల కార్యక్రమాన్ని ఎంవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమయంలో భూస్వాముల ఆధీనంలో ఉన్న 10 లక్షల ఎకరాలను పేదలకు పంచి, మూడువేల గ్రామాలను దొరల ఆగడాల నుండి విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టులది అని గుర్తు చేశారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అతీతంగా జరిగిందని స్పష్టం చేశారు. అలాంటి రైతాంగ సాయుధ పోరాటాన్ని నేటి బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు మతాలకు జరిగిన యుద్ధంగా ప్రకటించేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలందరూ తిప్పికొట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. కులం, మతం పేరుతో మతోన్మాద రాజకీయాలు చేస్తున్న మతోన్మాదులను తరిమికొట్టాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజలందరికీ వివరించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయిధర పోరాటస్ఫూర్తితో పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



తాడే బోయిన రామస్వామి...

**హైదరాబాదు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** చందానగర్ పరిధిలో గల న్యూ గుడ్ షెప్పర్డ్ చెవిట, మూగ హైస్కూల్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళు ్ల, షార్ప్ నర్లు, ఎరేజర్లు మొదలగునవి.పండ్లు, బిస్కెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ మానవుని సర్వతోముఖాభివృద్ధి కేవలం విద్య తోటే సాధ్యమన్నారు.ప్రపంచంలో చాలా దేశాల వెనుకబాటు తనానికి కారణం నిరక్షరాస్యత అని భావించి యూనిస్కో వారు తేదీ: 08 వ తేదిన 1967 నుండి అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రపంచమంతటా ఒక ప్రత్యేకమైన నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాద%శీ% డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడం దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం విద్య ప్రాథమిక హక్కుగా, వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిలో కీలక భాగమే అని తెలియజేయడమని అన్నారు. అక్షరాస్యత అనగా చదవడం, వ్రాయడం, అర్థం చేసుకోవడం లాంటివి. ఈ కార్యక్రమం వ్యక్తిగత సాధికారత మరియు సామాజిక పురోగతికి మూల స్తంభం. ఇటీవలి కాలంలో సమాజంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. విద్య, ఉపాధి అభివృద్ధి అవకాశాలకు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ఇంకా దూరంగానే ఉన్నారు. భారతదేశంలో మిజోరాం, త్రిపుర, లక్షద్వీప్, కేరళ మొదలైన రాష్ట్రాలు అక్షరాస్యతలో ముందంజలో ఉన్నాయి. బీహార్, అరుణాచల ప్రదేశ్, రాజస్తాన్ అట్టడుగున ఉన్నాయి. ప్రపంచంలోని దేశాలలో అండోరా దేశం 100% అక్షరాస్యతతో ఉంది. భారతదేశంలో అక్షరాస్యత నిష్పత్తి 80.9% ఉండగా అందులో పురుషులు 87.2%, మహిళలు 74.6% ఉన్నారు. ప్రపంచ జనాభాలో 86% మంది అక్షరాస్యులుగా ఉన్నారు. చదువుకు వయసుతో నిమిత్తము లేదు. భారతదేశం సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వంతో పాటు పౌర సమాజం కూడా కృషి చేయాలి. అప్పుడే భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సి, అధ్యాపకులు శోభ, అంజలి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి లో గాంధీ చౌక్ వద్ద సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి లిపాలాభిషేకం చేయడం జరిగింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు పేద ప్రజల నిత్యవసర వస్తువులపై ,ఆటోమొబైల్ రంగంలోని వస్తువులపై గణనీయమైన రీతిలో జిఎస్టి తగ్గించారనీ అన్నారు. ఇది చరిత్రలో గొప్ప మైలురాయిగా నిలుస్తుందని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పట్టణ గాంధీ చౌక్ లో పాలాభిషేకం చేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ. ప్రతి సామాన్యుడికి నిత్యవసర వస్తువుల ధరలు భారంగా మారకుండా జిఎస్టిని తగ్గించి మధ్యతరగతి ప్రజానీకానికి చేరువయ్యేలాగా నిత్యవసర వస్తువులపై12 % ఉన్న జీఎస్టీ ని 5% శాతం గా ఆటోమొబైల్ రంగంలో 28% గా ఉన్న జీఎస్టీ ని 18 % తీసుకు రావడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్క భారతీయుడు హెల్త్ ఇన్సూరెన్స్ , లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేస్తూ వీటిపై ఉన్న జీఎస్టీ ని పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందనీ అన్నారు. పేద ప్రజలపై వివిధ టాక్స్ ల పేరుతో ప్రజలను పట్టిపీడిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలకు మరింత చౌకగా నిత్యవసర వస్తువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనిత్యవసర వస్తువుల పై ఉన్న జిఎస్టి తగ్గిస్తే రాష్ట్ర వాటా తగ్గుతుందని కేంద్రంపై ఏడవడం ఆపాలని ప్రజల మేలు కోసం చేసే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాగతించాలని బిజెపి నాయకులు సూచించారు. ఈ భారతదేశం సర్వసత్తాక దేశం అని పుష్కలమైన సహజ వనరులు ఆర్థిక వనరులు , మానవ మానవుల కలిగిన దేశమని ఈ దేశం ఎవరికి తలవంచదని ఈ దేశంలో తయారైనటువంటి వస్తువుల పైన కక్షపూరితంగా పన్నులను విధిస్తూ తమ దారిలోకి తెచ్చుకోవాలని చూస్తుందని అన్నారు. కుటిల బుద్ధిని ప్రదర్శిస్తున్న కొన్ని దేశాలకు ఈ జీఎస్టీ తగ్గింపు అనేది ఒక చెంపపెట్టు లాంటిదని ఉన్నారు.ఈ దేశం స్వచ్ఛమైన స్నేహం కోసం ఎంత దూరమైనా వెళ్తుందని కుటిల బుద్ధితో బెదిరింపులకు కుట్రలకు పాల్పడితే దానికి తగ్గట్టు సమాధానం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి,బాలకిషన్ , బత్తిని దేవేందర్ , పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి, రాజేష్ ,మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు ,మాజీ పట్టణ అధ్యక్షులు కుచులకంటి, సతీష్, ప్రధాన కార్యదర్శి కుచులకంటి శంకర్, ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్, పులి రమేష్, కార్యదర్శి మామిడి రమేష్ కోశాధికారి గజానంద్ మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ యువ నాయకులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి ప్రతిష్ట తెచ్చిన పోడియం పండు దొర జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గెలుపు"



**రంపచోడవరం, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం శ్రమకు ప్రతిఫలంగా, కర్తవ్యనిష్ఠకు గుర్తింపుగా ఒక ఉపాధ్యాయుడు జిల్లా స్థాయిలో సత్కారం పొందారు. రంపచోడవరం మండలం కోరుమిల్లి ఎంపీపీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పోడియంపండు దొర జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా స్వీకరించారు. గురుపూజోత్సవం సందర్భంగా జరిగిన ఈ ఘన కార్యక్రమంలో ఆయనకు ఈ గౌరవం దక్కింది.ఈ సందర్భంగా పండు దొర మాట్లాడుతూ "ఈ అవార్డు నా వ్యక్తిగత విజయమే కాదు, నా పాఠశాల, నా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషికి లభించిన గుర్తింపు. ప్రత్యేకంగా సహకరించిన ఏజెన్సీ డీఈఓ మల్లేశ్వరరావు, ఎంఈఓ శ్రీనివాస్, యూనియన్ సభ్యులు, పాఠశాల సిబ్బంది అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని భావోద్వేగంతో తెలిపారు. అతని నిబద్ధత, శ్రమను కొనియాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ తరఫున రాష్ట్ర చైర్మన్ కారం రంగారావు, ఏపిటి డబ్ల్యుటిఏ రంపచోడవరం తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పోడియంపండు దొర చూపుతున్న శ్రద్ధ, బోధన పట్ల ఆయనకు ఉన్న మక్కువే ఈ గౌరవానికి కారణమని సహచర ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. కర్తవ్యపరుడు, విద్యార్థుల మనసులో స్థానం సంపాదించుకున్న గురువు, ఇప్పుడు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం సహచర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు గర్వకారణంగా మారింది.

## ట్రాక్టర్ బోల్తా యువకుడు మృతి

కేసు నమోదు చేసిన కొయ్యూరు పోలీసులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో కొయ్యూరు సమీపంలో చోటుచేసుకుంది. వీటికి సంబంధించిన ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తన సొంత పొలంలో వ్యవసాయ పనులు నిమిత్తం టాక్టర్ నడుపుతున్న చంద్రు సింహాచలం( 21)అనే వ్యక్తి ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో ట్రాక్టర్ చెట్టుకు ఢీకొని బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి టాక్టర్ ప్రమాదంలోమృతిచెందినచంద్రు సింహాచలం ను పోస్ట్ మార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి...



**కావలి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా 31 మంది లబ్ధిదారులకు సంబందించిన రూ.18,07,248 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు మన కార్యాలయం నుండి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 902 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, 587 మందికి ఇప్పటివరకు చెక్కులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. మొత్తం రూ.5,44,41,980 ఇప్పటివరకు అందించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## ఎంపీడీవో గా ఏవో బాలమురళికి అదనపు బాధ్యతలు

ఎంపీడీవో జెడివి ప్రసాద్ కు సామర్లకోటలో శిక్షణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల అభివృద్ధి అధికారిక గా పరిపాలన అధికారి బాలమురళికి విశాఖపట్నం జడ్పీ సీఈవో అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ విధులు నిర్వహించే ఎంపీడీవో జీడివి ప్రసాద్ నెలరోజుల పాటు సామర్లకోటలో జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నందున ఉన్నతాధికారులు కొయ్యూరు పరిపాలన అధికారి కి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో నెలరోజుల పాటు ఎంపీడీవో బాలమురళీకృష్ణ విధులు చేపట్టనున్నారు

## పండుగల సందర్భంగా ఆడపడుచుల కళ్ళలో ఆనందం నింపేందుకే చీరల పంపిణీ.....





**హైదరాబాద్ సెప్టెంబర్ 8. (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అత్యంత ఆనందాన్ని నింపే పండుగ అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఆడబిడ్డ కళ్ళలో ఆనందం నింపేందుకే రేవంతన్న బతుకమ్మ కానుక, ఇందిరా మహిళా శక్తి చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఈ చీరల ద్వారా మహిళలకు గౌరవం, సంతోషం, స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. ప్రతి మహిళకు రెండు నాణ్యమైన చీరలు (ఒక్కొక్కటి 800 రూపాయల విలువ గల) పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ సెప్టెంబర్ 22 నుండి 30 వరకు ప్రతిష్టాత్మకంగా చేపడతామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా బతుకమ్మకు కొత్త వెలుగులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. 6000 మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి, చేనేత రంగానికి ప్రభుత్వం రక్షణగా నిలుస్తుందని హామీ ఇచ్చారు....

## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 అర్జీలు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులనుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పరువు నష్టం కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట



**హైదరాబాద్ సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ బిజెపి నాయకులు దాఖలు చేసిన పరువు నష్టం దావా పిటిషన్ ను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. బిజెపి విధానాలపై న్యాయస్థానం మండిపడింది. రాజకీయాలకు న్యాయస్థానాలు వేదికగా చేసుకోవద్దని సూచించింది. రాజకీయ వ్యాఖ్యలు రాజకీయంగానే ఎదుర్కోవాలని ఈ సందర్భంగా బిజెపికి చురకలు వేసింది. 10 లక్షల జరిమానా విధిస్తామని బిజెపి నాయకులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు...

## 12 వేల కోట్ల విలువైన మాదక ద్రవ్యాల కేసులో అనేక సంచలనాలు



**హైదరాబాద్ సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువైన మోదకద్రవ్యాలను ముంబై పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాదులోని ఓ కంపెనీలో రోజువారీ కూలిగా చేరిన ముంబై పోలీసులు, మాదక ద్రవ్యాల గుట్టురట్టును చేదించారు. కానిస్టేబుల్ ను ఆ కంపెనీలోకి కూలిగా పంపి, మాదకద్రవ్యాల తయారీని పక్కాగా నిర్ధారించిన అనంతరం చర్లపల్లి లోని వాగ్దేవి ల్యాబ్లో ముంబై పోలీసులు మెరుపు దాడి చేశారు. మదకద్రవ్యాల కేసులో ప్రధాన నిందితులు శ్రీనివాస్, విజయ్ ఓలేటి, తానాజీ పట్వారిలను అరెస్టు చేసి విచారణ చేపట్టారు....

## ఎం బి పట్నంలో రైతులకు యూరియా పంపిణీ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఎంబి పట్నం రైతు సేవా కేంద్రంలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎంబి పట్నం లో 250 బస్తాల యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగిందని యూరియా ఎరువులు కొరత లేదని ప్రభుత్వం ఇచ్చిన ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు వీఆర్వో సత్తిబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఏ పి టి ఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక.



**జి.మాడుగుల, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలం లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా సొలబం సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా సరమండ. ధనుంజయ్ ను మండల ఉపాధ్యక్షులుగా మోస్య. రవి, మాసాడి. శ్రీనివాస్ మరియు కోరాబు నాగమణి ను కార్యదర్శులుగా ఉగ్రెంగి ధర్మారావు, వండ్లబు సత్యనారాయణ నాయుడు,%=%. విజయకుమార్,%ు%. కళ్యాణి వారిని అలానే జిల్లా కౌన్సిలర్స్ గా కోరాబు.రంజన్ కుమార్, అంగనైని రామచంద్రుడు, అడపా. నీలకంఠం నాయుడు అంబిడి. అనసూయ మరియు కోరాబు నాగమణి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి శెట్టి శాంతకుమారి వ్యవహరించారు అలానే జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహనరావు పరిశీలకులుగా వ్యవహరించారు.

## రత్నం ఫార్మసీ కళాశాల అధ్యాపకునికి జాతీయ ఉత్తమ పురస్కారం



**ముత్తుకూరు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లా: ముత్తుకూరు మండలం పిడతాపోలు గ్రామంలో ఉన్నటువంటి రత్నం ఫార్మసీ కళాశాల అధ్యాపకునికి జాతీయ ఉత్తమ అధ్యాపకునిగా పురస్కారం లభించింది. నేషనల్ టీచర్స్ డే అవార్డ్స్ - 2025 లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై ప్రపూర్ణ చంద్ర కు బెస్ట్ టీచర్ ఆఫ్ ది ఇయర్ ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ అవార్డుతో సత్కరించారు. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటెన్సీస్ ద్వారా ఈ అవార్డును ప్రధానం చేశారు.

## వేలాంగిని మాత న వదిన మహోత్సవాలు,



**సీతారామపురం. సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండల కేంద్రంలోని అరుంధతి వాడలో వేళాంగిణి మాత నవదిన మహోత్సవాలు స్థానిక ఫాదర్ వరప్రసాద్ అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు, సోమవారం చివరిరోజైనా దైవ సందేశాన్ని రెవిడెంట్ ఫాదర్ డి ఎస్ పౌల్ భక్తులకు వివరించారు, ఫాదర్ యెహూన్, ఫాదర్ డేవిడ్ ఆధ్యాత్మిక గీతాలు ఆలపించారు, అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు, అనేక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేలంగిని మాత దీవెనలను అందుకున్నారు,

## హుకుంపేటలో అక్రమార్కుల దందా!

### డ్రైనేజీ, కల్వర్ట్ కాలువ కబ్జా

### పట్టించుకొని అధికారులు, పాలకులు.





**హుకుంపేట,సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిలా,హుకుంపేట మండల కేంద్రంలో భూముల విలువలు అధికంగా పెరిగాయి. కోపరేటివ్ బ్యాంకు సమీపం లో ఉన్న డ్రైనేజీ కల్వర్ట్ తో పాటు కాలువ ను కూడా మట్టి పోసి కబ్జా చేశారు. ఏ కొద్ది అవకాశం ఉన్నా అన్యాక్రాంతం చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు అలసత్వం వహిస్తుండటంతో కబ్జాదారులూ రెచ్చిపోతున్నారు. హుకుంపేట మండల కేంద్రం లో డ్రైనేజీ కల్వర్టుల సమస్య తీవ్రంగా ఉంది.. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్లక్ష్యం కారణమే ఈ కబ్జాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు .. ఇంత జరుగుతున్న అరకు, పాడేరు ప్రధాన రహదారిలో ఇంత జరుగుతున్న అధికారులు మౌనంగా ఉండటం విమర్శలకు దారితీస్తుంది..

## కాఫీ బోర్డు సీఈఓతో ఆత్మీయ సమ్మేళనం.

### గిరిజన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.

### -కాఫీ బోడ్డు సీఈఓ కూర్మనరావు.





**అనంతగిరి, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అరకు వేలి మండలంలోని చినలబుడు పంచాయతీ పక్కనకుడి పరిసర ప్రాంతాలలో బెర్రీ బోర్ కాఫీ మొక్కలకు పురుగులు పట్టడంతో కాఫీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూర్మా రావు, కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యులు శెట్టి రాజు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ. కాఫీ బోర్డు రమేష్ కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కాఫీ బోర్డు సభ్యుడు జయతి ప్రభాకర్, కాఫీ బోర్డు సభ్యుడు కాఫీ కి సంబంధించిన డిపార్ట్మెంట్ నాంది ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు,ఐటీడీఏ పరిధిలో ఉన్న కాఫీ సంస్థ లెజెన్ వర్కర్లు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. కేంద్ర కాఫీ బోర్డు చీఫ్ ఎడ్యుకేటివ్ ఆఫీసర్ వచ్చిన మూడు గ్రామాల్లో కాఫీ పంటను సందర్శించి గిరిజనులతో ముచ్చటించారు. రానున్న రోజుల్లో మరింత కాఫీ సాగు కుదురుతం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు కాళోజీ జయంతి, తెలంగాణ తొలి పొద్దు

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్యజి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆయన తెలంగాణ తొలిపొ ద్దు , తెలంగాణ కాంక్షించిన యోధుడు.తెలంగాణ కోసం తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిక్కిచ్చిగా పోరాడిన మహావ్యక్తి కాళోజి .నా" గొడవ"పేరుతోప్రజాసమస్యలను అద్భుతంగా ఆవిష్క రించ రు. తమజీవితాంతం తెలం గాణ ప్రజల కోసం అంకితం చేసిన మహనీయులు .తన భావాలను తెలంగాణ యాస లో సులువుగా అర్థమయ్యే విధంగా చెప్పేవారు.తెలంగా ణ భాష అణచివేతకువ్యతిరే కంగా గళం మరియు కలంఎత్తి నారు.నిజాం రాజు యొక్క అరాచకపాలనకు వ్యతిరేకంగా ఎ మాత్రం సంకోచించకుండా పోరాడారు. తెలంగాణ ఉద్య మం తో పాటు స్వతంత్ర ఉద్య మంలోకూడాపాల్గొన్నారు.కాళోజీ 1914 కర్ణాటక రాష్ట్రం బీజా పూర్ జిల్లా లోని "రట్టిహళ్లిలో" జన్మించారు. పుట్టింది కర్ణాటక అయినా కన్నడ హిందీ, ఉర్దూ, మరాఠీ భాషలు కూ డా బాగా వచ్చేవి. బీజాపూరు నుంచి వచ్చి వరంగల్ జిల్లా లోని మడికొండ లోవచ్చిస్థిరపడ్డారు.ప్రజల యొక్క సమస్య లను తనబిగేయాల రూపంలో వర్ణించేవారు. ప్రాథమిక విద్య ను మడికొండలో పూర్తి చేసుకు ని హైదరాబాద్లోని చౌమహల్ పాఠశాలలో, సిటీ కాలేజీ హన్మ కొండలో కాలేజీ విద్యానుపూర్తి చేసి 1939లో న్యాయ కళాశా లలో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. చదువు యొక్క ప్రాధాన్యత గుర్తించి ప్రతి గ్రామంలో ఒక లైబ్రరీ ఉండాల ని కోరుకునేవారు. సత్యాగ్రహ ఉద్య మంలో పాల్గొని కేవలం 25 సంవత్సరాల వయసులో జైలు కు వెళ్లి వచ్చారు. ఈ కాలంలో మనం చూసే పొలిటి కల్ వ్యవస్థ పైఆ రోజుల్లోనే రాశారు. బురుగులరామకృష్ణా రావు,పీవీ. నరసింహారావు వంటి వారితో కలిసి ఉద్యమం లో పాల్గొన్నారు.గణపతి ఉత్సవాలుజరిపారు.తెలంగాణ ప్రజల్లో చదువు యొక్క ప్రాముఖ్యతను వ్యాపింప చేయడానికి ఆంధ్ర సారస్వత పరిషత్ ను స్థాపించిన ప్రముఖులలో ఒకరు. రజాకార్ల దౌర్జన్యానికి వ్యతిరేకంగా మహాసభలు పెట్టి ధైర్య సాహ సాలనుప్రదర్శించారు.స్వరాజ్య సమరంలో ఉస్మానియా విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు వారిని నాగపూర్ యూనివర్సిటీ లో చేర్పించి ఆదుకున్నారు. 1972వ సంవత్సరంలో తామ్ర పత్ర పురస్కారము, 1992లో భారత దేశం లో రెండవఅత్యున్నత పురస్కారం పద్మవిభూష ణ్ అవార్డునుపొందారు. 1992 కాకతీయయూనివర్సిటీ నుం చి గౌరవ డాక్టరేట్ పొందారు. కాళోజీ నవంబర్13, 2002 వసంవత్సరంలో తెలంగాణ లోని వరంగల్ జిల్లాలో తుది శ్వాసవిడిచారు.తెలంగాణప్రభుత్వం కాళోజిపై గౌరవతో అతని 100 వ పుట్టిన రోజు సందర్భంగా సెప్టెంబర్ 2014 నుంచి తెలంగాణ భాషా దినోత్సవంగాప్రకటించింది. 2015 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆయన జన్మ దినాన్ని నిర్వహిస్తుంది. కాళోజీ పేరు మీద వరంగల్లో ఉన్న ఆరోగ్యవిశ్వవిద్యాలయానికి అతని పేరు పెట్టింది. హనుమకొండలో కాళోజీ క్షేత్రం కూడా నిర్మించబోతున్నారు. పుట్టుక నిది చావు నీది బతకం తా దేశానిది అని దేశ భక్తిని చాటుకున్న వ్యక్తి. అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏఏ పాటి వాడో చూడుఎన్నుకుంటేవెలగ బెట్టడం కాదు ఇప్పటిదాకా ఏం చేశాడో చూడు. పెట్టుకొన్న టో పి కాదు పెట్టిన టోపీ చూడు అంటూ తన గొడవ ప్రజల కోసం అంటూ ప్రశ్నించిన భయంలేని కవి ప్రజా కవి కాళో జి. నాది బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష ఇత ర భాషలపై మోజుతో మాతృభాషను విస్మరించే వారిని ధై ర్యంగా హెచ్చరిస్తారు. అందుకే ఆయన జయంతి తెలంగాణ భాషదినో త్సవంగా మారింది. ఏ భాష నీది ఏమి వేషము రా ఈ భాష ఈ వేషం ఎవరికోసం రా ఆంగ్ల మందును మాటల న గానే ఇంత కులుక కుల్కెద వెందుకురా, తెలుగువాడివై తెలుగు రాదనుచు సిగ్గు లేక ఇంకా చెప్పు ఎందుకురా అన్య భాషలు నేర్చి ఆంధ్ర%శీ%బురాదం చు సకిలించు ఆంధ్రుడా సావ వెందుకురా అంటూ తెలుగు భాష పైన మాండలిక భాష పైన ఉన్న ప్రేమను స్పష్టంగా వ్యక్తి కరించాడు. ఇట్లా అన్ని కోణాలలో ప్రపంచంలో జరుగు తు న్న గందరగోళాలన్నింటికీ గొడవస్పందించింది.కవితల తూటాలు చిందించింది. అడ్డ మైన మురికినంత తన్నేసే జీవనది అతని గొడవ నా గొడవకు ప్రాప్తి అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆరాధ్య డు అంటూ తన స్పష్టతను వివరించాడు. తన మరణంత రం కాకతీయ వైద్య కళాశాలకు తన దేహాన్ని దానంచేసి వేలాది మందికి ని స్వార్థ సేవ లో స్ఫూర్తిని నింపారు. ఆనాడే అవయవదానం పై ముందు చూపునుప్రదర్శించినప్రజాకవి. తెలంగాణ తొలిపొద్దు, ని త్యం ప్రసరించేభానుడు.అన్యాయం ఎక్కడ ఉంటే అక్కడగొడవ పడే కాళోజీకి ప్రశ్నించే గొంతు కలు ,అన్యాయన్ని ఎదిరిం చే వారు ఉన్నప్పుడే నిజమైన నివాళి.సినిమా వీలనీల బాషా గా వ్యక్తీకరించబడ్డ మన తెలం గాణ తెలుగు ఈ రోజు తలెత్తు కొని గౌరవం పొందుతుంది దా నికి కారణం నిస్సందేహంగా కా ళోజీ కారణం ఈ సంత్సరం 2025 కాళోజి పురస్కారం ప్రము ఖ సాహితీ వేత్త కవి విమర్శకు రాలు, కార్టూనిస్టు వెల్లుట్ల రమాదేవి ఎంపిక చేసింది.

## జలదంకి మండలం వేములపాడు పంచాయతీ లో జనసేన పార్టీ లో 20 కుటుంబాలు చేరిక



**జలదంకి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం వేములపాడు పంచాయతీ జనసేన నాయకులు పల్లికొండ మాధవ రావు మరియు పసుపులేటి వెంకటరావు ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గం %జూశీష% కొట్టే వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిధులుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు మరియు పంచాయతీ రాజ్ శాఖ లో పలు అభివృద్ధి పనులకు నచ్చి దాదాపు 20 కుటుంబాలు పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కొట్టే వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ పార్టీ లో చేరిన వారు %అఋ% కూటమి సభ్యులతో కలిసి అభివృద్ధి పనులలో భాగస్వాములై రాబోయే స్థానిక ఎన్నికలలో కూటమి సభ్యులను గెలుపుంచుకొని పార్టీ ని విజయతీరాలకు చేర్చాలని నాయకులను కోరారు.

ఈ కార్యక్రమం లో ఉదయగిరి నియోజకవర్గం నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, మండల ఉపాధ్యక్షులు రఘు, %ూాజూ% డైరెక్టర్ జానీ, మండల సీనియర్ నాయకులు మనోహర్, శ్రీనివాసులు, మధు, ఖాజా మస్తాన్, కొట్టే ప్రభాకర్ మరియు పార్టీ లో చేరిన నాయకులు

- పేలపోలు నాగరాజు
- కొట్టే సుబ్బారావు
- కొట్టే వెంకట కృష్ణయ్య
- పేరిశెట్టి మాల్యాద్రి
- పేరిశెట్టి మాధవరావు
- పసుపులేటి ప్రసాద్
- పసుపులేటి సుబ్బారావు
- ఊసా మహేష్
- పేరిశెట్టి చంద్రమౌళి
- తేలిప్రోలు శేషయ్య
- కాకర్ల మస్తాన్
- కుంజేటి రవి
- గోని నవీన్

అతిదరులు పాల్గొన్నారు

## శ్రీశైలం దేవస్థానం లో లోకకల్యాణార్థం పంచమఠలలో పూజాధికాలు







**శ్రీశైలం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణార్థం పంచమఠాలలో అభిషేకం పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది... కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాధికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పంచారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా పకాలంలో తగినంత వర్షాలు కురిపి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి జజాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంఠమఠంలోని గణపతికి పూజాదకాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మకాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం అంతరాలయం, ముఖమండపఆ సాధారణ లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మకాలన్నీ త ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయున్క బాగాన మంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అని మఠాలు పంచమకాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం విభూతిమఠం రుద్రాక్షమణాలను



దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కలకర్యాలు అనిపించడం జరుగుతుంది..

## వాగు పోరంబోకు దురాక్రమణుమూగజీవాలకు పొంచి ఉన్న పెనుముప్పు

**నెల్లూరు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లా, చేజర్ల మండలం,చిత్తలూరు గ్రామ పరిధిలో ఉన్న రెడ్డిగుంట వాగు కు సంబంధించి సుమారు 20 ఎకరాల పైచిలుకు వాగు పోరంబోకు భూమిని అక్రమంగా దురాక్రమణకు గురైందని, దీంతో చేజర్ల కండ్రిక, చీరల వారి కండ్రిక, రెడ్డి వారి కండ్రిక తదితర గ్రామాలకు సంబంధించిన ఆవులు మేకలు గొర్రెలు, బర్రెలు తదితర మూగజీవాలకు త్రాగునీరు లేక పెనుముప్పు ఏర్పడే అవకాశం ఉందని చిత్తలూరు గ్రామస్తులు తెల్లబాటి వెంకట కృష్ణయ్య మరియు కూరపాటి భక్తవత్సల బాబు ఆరోపిస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ కు విన్నవించుకున్నారు.నెల్లూరు నగరంలోని స్థానిక కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న తిక్కన భవన్లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చిత్తలూరు గ్రామానికి చెందిన తెల్లబాటి వెంకట కృష్ణయ్య, కూరపాటి భక్తవత్సల బాబు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదేపల్లి పెంచల హర్ష



రాజకీయ అధికార అండతో, మీడియాను అడ్డం పెట్టుకొని వాగు పోరంబోకు సుమారు 25 ఎకరాలు పైగా దురాక్రమణ చేశాడని ఆరోపించారు. మోదేపల్లి పెంచల హర్ష అక్రమంగా ఆక్రమించిన వాగు పోరంబోకు ఇటు చిత్తలూరు, అటు చేజర్ల కండ్రిక, చీరల వారి కండ్రిక తదితర గ్రామాలకు చెందిన బర్రెలు, గొర్రెలు, మేకలు, ఆవులు తదితర మూగజీవాలు ఎండాకాలంలో త్రాగేందుకు వర్షపు నీరు ఆ ప్రాంతంలో అధికంగా నిల్వ ఉంటుందని తెలిపారు. అటువంటి నీరు నిలువ ఉండేందుకు 100 శాతం అవకాశం ఉన్న వాగు పోరంబోకులో ఉన్నటువంటి పెద్ద పెద్ద గుంతలను సైతం జెసిబి యంత్రాలతో చదును చేసి, వ్యవసాయ భూములుగా ఆక్రమించుకునేందుకు వాగు పోరంబోకును చదును చేశారని తెలిపారు. ఇదే విషయాన్ని మండల తహసిల్దారు మురళి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లేదన్నారు. అంతేకాకుండా సోమవారం జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నప్పటికీ విచారణ జరిపిస్తామని చెప్పారే తప్ప, వాగు పోరంబోకు దురాక్రమణలు ఆపే ప్రయత్నం చేయలేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని గ్రామ విఆర్ఓ దృష్టికి తీసుకెళ్లగా, వీఆర్వో విచారణ జరిపామని సదరు పొలానికి అసైన్మెంట్ పట్టా ఉన్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వాగు పోరంబోకు పట్టా ఇవ్వడం, తీసుకోవడం జరుగుతుందా అని ప్రశ్నించారు. ఒకవేళ పట్టా ఇచ్చి ఉంటే ఒక వ్యక్తికి 20 ఎకరాల పైగా ప్రభుత్వ భూమిని ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయమై విచారణ జరిపి బర్రెలు, గొర్రెలు, మేకలు, ఆవులు వందలాది మూగజీవాలకు తాగునీరుకి నిలయమైన వాగు పోరంబోకును కాపాడాలని విజ్ఞప్తి చేసుకున్నారు.



## పురోహితులు వేదుల హనుమాన్ కు సన్మానం

**కాట్రేనికోన సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన సుదీర్ఘ కాలంగా పురోహిత వృత్తిలో ఉంటూ పురహితవు కోరే పురోహితులను అమలాపురం ఆపస్థంభ పురోహిత పరిషత్ భాద్రపద పౌర్ణమి ఆదివారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఇందులో భాగంగా కాట్రేనికోన మండలం నుండి నడవపల్లి గ్రామానికి చెందిన పురోహితులు బ్రహ్మశ్రీ వేదుల ఆంజనేయ మూర్తి (హనుమాన్) ఎంపిక చేసి ఘనంగా సన్మానించి సత్కరించారు. వీరి తాతగారు వేదుల ఆంజనేయులు వద్ద చిన్నప్పుడే స్మార్త విద్య పెదనాన్న సత్యనారాయణమూర్తి ద్వారా జ్యోతిషం వాస్తు శాస్త్ర ప్రావీణ్యం తండ్రి సీతారామచంద్ర మూర్తి నుండి వ్యాకరణం సాహిత్యం నేర్చుకుని వంశపారంపర్యంగా ఉన్న పౌరోహిత్యం లో వివాహాలు దేవతా ప్రతిష్ఠలు హోమాలు వైదిక వృత్తిలో ఎన్నెన్నో కార్యక్రమాలు స్థానిక పెద్దల సహకారం పురోహితులు గా విధులు నిర్వహిస్తున్నారు. వీరి సేవలను గుర్తించి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ విద్యా పీఠ అధ్యక్షులు, ఆగమాభిజ్ఞ, ధనంజయ,(విమలానందనాథ) గురువర్యులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్రహ్మణ్య శర్మ (చిన్న) వారి చేతులమీదుగా ఘనంగా సన్మానించి సత్కరించడం పట్ల కాట్రేనికోన మండల బ్రాహ్మణ సేవా సంఘం హర్షం వ్యక్తంచేశారు. అలాగే కాళ్ళకూరి కామేశ్వర శర్మ తమ గురువుగారికి ఈవిధంగా సత్కరించడం పట్ల సంతోషం తో కుండలేశ్వస్వామి వారి అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో ఉన్నత అభివృద్ధి చెందాలని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# 15 నెలల్లో చంద్రబాబు కనివినీ ఎరుగని సంక్షేమం అందించారు : ప్రత్తిపాటి

- 15 ఏళ్లు ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంటే జరిగే మేలు ప్రజలకు వివరించండి.
- జగన్, వైసీపీ అసత్యప్రచారాన్ని తిప్పికొట్టి, పథకాలపై విస్తృత ప్రచారం చేయండి
- ఉరవకొండ పార్టీ శ్రేణులకు మాజీమంత్రి ప్రత్తిపాటి మార్గనిర్దేశం




**చిలకలూరిపేట సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కష్టనష్టాలు అధిగమించి, సవాళ్లు... సంక్షోభాలను అవకాశాలుగా మలిచి ప్రజలకోసం ఏ ముఖ్యమంత్రికీ సాధ్యంకానన్ని సంక్షేమపథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 'సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్' విజయోత్సవ సభ నిర్వహణలో భాగంగా టీడీపీ అధిష్టానం ఆదేశాలమేరకు ప్రత్తిపాటి సోమవారం ఉరవకొండ నియోజకవర్గ శ్రేణులతో సమావేశమయ్యారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి స్థానిక పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తల అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్న అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. 15నెలల పాలనలో కూటమిప్రభుత్వం కనివినీ ఎరుగని రీతిలో ప్రజలకు సుపరిపాలన అందించిందన్న ప్రత్తిపాటి... మరో 15 ఏళ్లపాటు మనప్రభుత్వం అధికారంలో ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకమై పథకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. కూటమిప్రభుత్వమే 15 ఏళ్లు అధికారంలో ఉండాలని, అప్పుడే రాష్ట్రం దేశం గర్వించే స్థాయిలో అభివృద్ధి చెందుతుందంటున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యల్లోని వాస్తవాన్ని పార్టీ శ్రేణులు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. ఐదేళ్లు ప్రజలకు ఏమీ చేయలేదు కాబట్టే.. వైసీపీ అవాస్తవాలు నమ్ముకుంది జగన్ పచ్చి అబద్ధాలకోరని, ఆయన.. వైసీపీ చేస్తున్న అసత్యప్రచారాన్ని ఎప్పటికప్పుడు టీడీపీ శ్రేణులు సమర్థంగా తిప్పికొట్టాలన్నారు. కేంద్రప్రభుత్వమిచ్చిన నిధుల్ని పక్కదారి పట్టించి, ఒక్క మెడికల్ కాలేజీకూడా సక్రమంగా పూర్తిచేయని జగన్, 17 కాలేజీలు కట్టించినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఇలా అన్ని విషయాల్లో జగన్..వైసీపీ దుష్ప్రచారాన్నే నమ్ముకున్నాయని, ఐదేళ్లు ప్రజలకు ఏమీ చేయలేదు కాబట్టే ఆ పార్టీ అవాస్తవాలతో నెట్టుకొస్తోందన్నారు. తమ పాలనలో ప్రజలకు ఈ మంచి చేశాము..ఫలానా అభివృద్ధి చేశామని చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో, పనిచేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చేస్తోందన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

ఖరీఫ్ అవసరానికి మించి నిల్వలు ఉన్నాయి

కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




**ఆలమూరు,సెప్టెంబర్ 8(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో యూరియా కొరతలేదని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. సోమవారం ఆలమూరు మండలం జొన్నాడలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడారు. తొలకరి సాగు ఏ విధంగా జరుగుతుందో వారిని అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ ల వల్ల రైతులకు ఏ విధంగా ప్రయోజనాలు కలుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఎరువులు చల్లారా? యూరియా అవసరముందా? నానో యూరియా ఎందుకు వినియోగించడం లేదు తదితర అంశాలను రైతులను కలెక్టర్ అడిగారు. యూరియా కొరతలేదని, వరి దుబ్బు కట్టిన ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా అవసరం కూడా పెద్దగా లేదని రైతులు కలెక్టర్ కు తెలియజేశారు. నానో యూరియా చల్లడానికి ఖర్చులు అధికంగా అవుతున్నాయని రైతులు కలెక్టర్ కు తెలిపారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం వల్ల ప్రయోజనాలు కలుగుతున్నాయని రైతులు కలెక్టర్ తో అన్నారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సాగుకు 16 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, ఇప్పటికే 20 వేల మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. మరో వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. ఈ అంశం క్షేత్రస్థాయిలోని రైతులందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతోనే రైతులతో మాట్లాడినట్లు తెలిపారు.

# నేడు కాళోజీ సాహితీ పురస్కారం స్వీకరించనున్న ప్రముఖ కవయిత్రి నెల్లుట్ల రమాదేవి



**ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం హర్షం వ్యక్తం చేసిన ప్రముఖ కవి కంకణాల భీంగల్ రాజేశ్వర్ తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకమైన కాళోజీ సాహిత్య పురస్కారానికి ఎంపికైన ప్రముఖ కవయిత్రి నెల్లుట్ల రమాదేవి అభినందనీయురాలని ప్రముఖ కవి, కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. 2025 సంవత్సరానికి గాను బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్, కార్టూనిస్ట్, వ్యాఖ్యాత, కథకురాలు, ఉపన్యాసకురాలు, విజయ్ విద్యాసంస్థల మెంబర్ నెల్లుట్ల రమాదేవి కాళోజీ సాహితీ పురస్కారాన్ని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు అవార్డును బహుకరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల కమిటీ రమాదేవి పేరును ఎంపిక చేసింది. కాళోజీ నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 9న తెలంగాణ భాషా దినోత్సవం లో భాగంగా కాళోజీ అవార్డును నెల్లుట్ల రమాదేవికి ప్రదానం చేయనున్నారు. రమాదేవిని సత్కరించడంతోపాటు అవార్డు కింద రూపాయలు 1,01,116 నగదు బహుమతిని అందజేయనున్నారు. రమాదేవి స్వస్థలం జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్. తల్లిదండ్రులు శకుంతలా దేవి, రాంచందర్ రావు. ఈమె ఆంధ్ర బ్యాంకులో పనిచేసి సీనియర్ మేనేజర్ గా ఉద్యోగ విరమణ పొందారు. బాల్యం నుండే సాహిత్యం పై మక్కువతో అనేక రచనలు చేశారు. మనసు భాష, రమణీయం, మనసు మనసుకూ మధ్య, చినుకులు, తల్లి వేరు, అశ్రువర్షం, రమాయణం లాంటి అనేక కవితలు, కథలు, నానీలు రాశారు. "రమ" కలం పేరుతో కార్టూన్లు కూడా వేస్తారు. సుశీల నారాయణరెడ్డి పురస్కారం, తెలుగు వర్సిటీ కీర్తి పురస్కారంతో పాటు పలు అవార్డులు, రివార్డులు రమాదేవిని వరించాయని కంకణాల రాజేశ్వర్ అన్నారు. కాళోజీ తొలి మహిళ అవార్డు గ్రహీత రమాదేవి కావడం గమనించదగింది. నెల్లుట్ల రమాదేవి సాహిత్య కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

# నల్లమల అటవీ శాఖ అధికారులుచెంచు గిరిజన కుటుంబాలను ఆదుకుంటామని డీఎఫ్ఓ సందీప్ కృపాకర్ చెంచు గిరిజనులకు హామీ

చెంచు గిరిజన సమస్యలను పరిష్కరిస్తాం. డిఎఫ్ఓ సందీప్ కృపాకర్ ఎరక్షన్ బాబు.

కలిసిన గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం




**శ్రీశైలం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం డిఎఫ్ఓ ఆఫీస్ నందు డిఎఫ్ఓ సందీప్ కృపాకర్. కొమరం భీం ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులువై. ఆశీర్వాదం వారిని కలిసి వినతిపత్రం ఇచ్చి వారితో మాట్లాడుతూ పెదారుట్ల నివాసముంటున్న చెంచు గిరిజన కుటుంబాలకి కుటుంబానికి ఐదు ఎకరాల సాగు భూమి ఇళ్ల స్థలాలు మంచినీటి వసతి కల్పించాలని చినారుట్లలో కరెంటు లేక చెంచులు చాలా ఇబ్బంది పడుతున్నారని కరెంటు విషయాన్ని అడగగా ఐటీడీఏ పీవోతో మాట్లాడి. మీరు అప్లికేషన్ పంపిస్తే కరెంటుకు అనుమతులు ఇస్తానని. ఆయన తెలిపారు చెంచుల సమస్యలను పరిష్కరించండి అని కోరగా స్పందించిన ఆయన చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకుంటా మని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం డిఎఫ్ఓ కలిసేందుకు వచ్చిన ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జిఎలక్షన్ బాబు కూడాని కలిసి వినతిపత్రం ఇచ్చి చెంచుల సమస్యల గురించి వివరించడం జరిగింది చినారుట్లలో కరెంటు మంచినీటి సమస్య స్పందించిన ఆయన ప్రస్తుతానికి ఇంటింటికి చెంచు నివాసముంటున్న. అడవిలో ఉన్నఅన్ని చెంచు గిరిజన గుడాలకు సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామని త్వరలో చినారుట్లకు కరెంటు వచ్చేలోగా అధికారులతో మాట్లాడుతానని వారు తెలిపారు కలిసిన వారిలో కొమరం భీం గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఉడుముల వెంకటేశం భ్రమరాంబ మంతమ్మ,కర్ణ ,లక్ష్మీదేవి,. వీరమ్మ .గంగయ్య. సువార్త తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కార్మిక సంగం బికేఎంయు రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం గట్టుప్పల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా




**డైలీ న్యూస్ గట్టుపల్ సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గట్టుప్పల్ మండల తాహసిల్దార్ కార్యాలయంముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి బొలుగురు నరసింహ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు ఇచ్చిన హామీల అమలుకై సెప్టెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయండి .కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని 2 లక్షల 70 వేల కోట్లు కేటాయించాలని 200 రోజులు పని దినాలు కల్పించి రోజువారి వేతనము 700 రూపాయలు ఇవ్వాలని పట్టణ ప్రాంతంలోని మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పనిని విస్తరించాలని ఆయన డిమాండ్ చేశారు పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు,సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీల బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు జరిపి వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశార 2016నుండి4016, 4016 నుండి 6016వేలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని మహిళలకు గృహలక్ష్మి పథకం అమలు జరిపి నెలకు 2500 ఇవ్వాలని పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలి బీ ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని స్థలాలిచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని వ్యవసాయ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 లక్షలబీమా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శి బీవనపల్లి రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వల్ల పెంటయ్య ఉపాధ్యక్షులు గూడెపు నరసింహ మండల నాయకులు కందాల ముత్యాం దేందేనరసింహ రాపోలు సత్తయ్య మాధగోని యాదయ్య కట్ట ధర్మయ్య అనిమల్ల శేఖర్ కట్ట చెన్నయ్య కట్ట శేఖర్ కొల్లూరు లింగయ్య బాలం లింగయ్య బరిగల యాదయ్యతదితరులు పాల్గొన్నారు...

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల అన్నప్రసాద విచారణకు విరాళం




**శ్రీశైలం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు, విరాళంవి. రాజశేఖరరెడ్డి, కర్నూలు వారు ఈ రోజు దేవస్థాన%శీ % అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాద్‌కు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# రాష్ట్ర క్రీడ రంగంలో సత్తా చాటిన ముచ్కూర్ విద్యార్థులు



**ప్రతినిధి ముఖిద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ ముష్కూర్ గ్రామం రాష్ట్ర జాతీయ క్రీడా పోటీలలో పతకాలు సాధించిన ముచ్కూర్ పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానంలి సోమవారం నాడు ఉదయం టిఎన్జీవో భవన్ నిజామాబాదులో జరిగిన జిల్లా స్కూల్ గేమ్స్ సర్వసభ్య సమావేశంలో 2024-25 విద్యా సంవత్సరం రాష్ట్ర జాతీయ పోటీలలో పతకాలు సాధించన ముచ్చుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏడు క్రీడాకారులో పాల్గొన్న డి అశ్విని. కె హారిక.కె నిహారిక దినేష్.రెన్షిత్.మరియు మేధాంష్ గౌడ్ లు పథకాలు సాధించారు జిల్లా విద్యాధికారి పి అశోక్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణి, డిసిఇబి సెక్రెటరీ సీతయ్య, సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా సాఫ్ట్ పాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగా మోహన్ లు ఘనంగా సన్మానించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఘన సన్మానాన్ని అందుకున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులుజి ఉపాధ్యాయ బృందం ముచ్కూర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగా గౌడ్. మరియు గ్రామ సభ్యులు తదితరులు అభినందించారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

సిపిఎం రాష్ట్ర నాయకురాలు అనురాధ పిలుపు...




**భువనగిరి సెప్టెంబర్ 8. (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నిర్వహించే ప్రజా సదస్సుకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం వనము రాజు అధ్యక్షతన జరగగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు పట్టణంలోని దివ్య ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సాయుధ పోరాటం, ప్రజా విజయాలు, వాస్తవాలు, వక్రీకరణలు అనే అంశంపై జిల్లా సాహసను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం జాగీర్దార్లకు, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం అని గుర్తు చేశారు. బానిసత్వంలో బ్రతుకుతున్న ప్రజలను సంఘటితం చేసి, ప్రజలను విముక్తి చేసిన మహోన్నత ఉద్యమం అని తెలిపారు. గెరిల్లా ఉద్యమాలను నడిపి, 3000 గ్రామాలను విముక్తి చేసి, పదిలక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత సాహిద పోరాటం అని చెప్పారు. తెలంగాణ సాయుధపూర్ లో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు అమరులు అయ్యారని తెలిపారు. దోపిడీ, పీడన, అసమానతులతో బానిస బ్రతుకుల విముక్తికై కుల, మతాలకు అతీతంగా జరిగిన ఈ పోరాటం దేశ, విదేశాలను ఆకర్షించిందని గుర్తు చేశారు. ఇలాంటి త్యాగచరితలేని, పోరాట వారసత్వంలోని, ప్రజా అభ్యుదయం లేని, మతోన్మాద అవకాశ రాజకీయాలకు తెరలేపిన బిజెపి, సంఘ పరివార్శక్తులు మహోత్సవాల వీర తెలంగాణ పోరాట చరిత్రను మతోన్మాద దృష్టితో చూసి, వికృత భాష్యాలు చెప్పి, ప్రజలు నిర్మించిన చరిత్రను వక్రీకరించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న మతోన్మాద శక్తుల ప్రచారాలను ప్రజలంతా తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సమాజంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, పతన నాయకులు వల్దాస్ అంజయ్య, పర్వతం బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

# ముసాయిదా జాబితా విడుదల చేసిన అధికారులు




**ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల్ కేంద్రంలో సోమవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో వేల్పూర్ ఎంపీడీవో సమావేశం నిర్వహించారు వేల్పూర్ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో శనివారం రోజున జారీ చేయబడిన ఎంపీటీసీ జడ్పిటిసి ముసాయిదా ఓటర్ల జాబితా. ఫైనల్ పోలింగ్ కేంద్రాల వివరములు తగు సూచనలు సలహాలు ఏవైనా ఆక్షేపణలు ఇచ్చుటకు సమస్త రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో ఉదయం 12 గంటలకు ఎంపీడీవో సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు వారి అమూల్యమైన సూచనలు ఎన్నికలకు సందేహాలు నివృత్తి చేసుకున్నారు వేల్పూర్ మండలంలో అన్ని గ్రామాల ఎంపీటీసీ జడ్పిటిసిల ఓటర్ లిస్టులు పరిశీలించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు మరియు మండల సూపరిండెంట్ నివేదిత. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న బ్యాంకు మేనేజర్ కు వీడ్కోలు పలికిన బత్తుల.....



**ఆలేరు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆలేరు బ్రాంచ్ మేనేజర్ చెరుకూరి రామకృష్ణ బదిలీపై వెళ్తున్న సందర్భంగా మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి సోమవారం నాడు శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మేనేజర్ ఖాతాదారులకు, పాల ఉత్పత్తి సహకార సంఘాలకు ప్రత్యేక బ్యాంకు సేవలు అందించి, ఖాతాదారుల మనలను పొందారని అన్నారు. ఈ సందర్భంగా నూతన మేనేజర్ గా వచ్చిన నితీష్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంతపురి పాల సంఘం చైర్మన్ పులుసు సతీష్ రెడ్డి, బహుపేట చైర్మన్ పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభాకర్ రెడ్డి సేవలు వెలకట్టలేనివి....



**ఆలేరు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రగతి విద్యా మందిర్ పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ కాయితి ప్రభాకర్ రెడ్డి దంపతులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో గత 28 సంవత్సరాలుగా నిర్విరామ కృషి చేస్తూ, నిక్కచ్చిగా, పట్టుదలతో, విద్యార్థుల భవిష్యత్తుకు పూలబాటలు వేస్తూ, తనదైన సెల్లులో విద్యాసంస్థలు నడిపిస్తున్న ప్రభాకర్ రెడ్డి నిరంతర విద్యా శ్రామికుడు అని కొనియాడారు. అనంతరం జనని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు జ్ఞాపకం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మైదాన్ భాస్కర్, అధ్యక్షులు పేరపు ఆనంద్, కన్వీనర్ కమలాకర్, కార్యదర్శి మద్దూరి శ్రీకాంత్, సభ్యులు జూకంటి సంపత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ాంధీభవన్లో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో సోమవారం పాల్గొన్నారు. విస్తృత స్థాయి టిపిసిసి పార్టీ సంస్థ గత నిర్మాణం పై చర్చ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. . జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలపై చర్చ , 4 తేదీ 15 నా కామారెడ్డి లో బహిరంగ సభ విజయవంతం పై చర్చ, 5 ఓట్ చోరీ, గద్దిచౌడ్, కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించినట్లు తెలిపారు. . అధ్యక్షుల వారి అనుమతితో మిగతా అంశాలు ఈ అంశాలపై విస్తృతం స్థాయి సమావేశం జరిగినది గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# మండల స్థాయి 69వ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎంఈఓ లక్ష్మి



**ఆలేరు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జేఎన్జే పాఠశాలలో ఆలేరు మండల స్థాయి 69వ పాఠశాలల క్రీడోత్సవాలను మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు తమలోని అత్యున్నత ప్రతిభను కనబరిచి మండలానికి పేరు పెట్టే అతను తీసుకురావాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులు క్రీడలతోపాటు విద్యలో రాణించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెఎంజె ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆగ్నేస్, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మాదాని జోసెఫ్, రిటా, వసంత కుమార్, ఆర్ కవిత, గడసంతల భాస్కర్, విజయలక్ష్మి, వరలక్ష్మి, సందీప్, కవిత, సుహాసిని, శ్రీలత, శివకుమార్, భీమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుని సన్మానించిన తాజా మాజీ సర్పంచ్



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వల రాములు ఇటీవల జిల్లా ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య ప్రధానోపాధ్యాయులు రాములను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు ప్రధానోపాధ్యాయులుగా తమ గ్రామంలో సేవలు అందించడం సంతోషకరమని అన్నారు. రాములు హయాంలో పాఠశాల అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని చెప్పారు. ఆయన పాఠశాలను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతూ, ప్రజల ప్రశంసలతో పాటు, అధికారుల మన్ననలు పొందడం గొప్ప విషయం అని అన్నారు. గతంలో తాను విద్యా కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు పాఠశాల భవనాలను నిర్మించాలని గుర్తు చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థిక సహకారం అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండల్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట కృష్ణ, భాస్కర్, సతీష్, భాను, కవిత, అరుణ, వినోద్, మాజీ ఉప సర్పంచ్ కారింగుల కిష్టయ్య, మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కర్రె చంద్రశేఖర్, నాయకులు ఎండి ఇమామ్, మోటె శేఖర్, బరిగే రాజు, కర్రె లింగస్వామి, పల్లపు రాజుకుమార్, కంకల రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## రాంరెడ్డిపల్లిలో రూ.56116 పలికిన లడ్డూ



**మర్రిగూడ సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూ వేలంలో రికార్డు ధర పలికింది. మాదగోని నర్సింహా, అండాలు దంపతులు రూ. 55,116కు లడ్డూను, బలుసుల మల్లయ్య, ఎల్లమ్మ దంపతులు రూ. 52,116కు కలశాన్ని కైవసం చేసుకున్నారు.కార్యక్రమంలో ఉత్సవవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుంభవృష్టివర్షానికి పాడి- రత్నంపేట వంతెన ధ్వంసం

వాగు దాటకుండా బందోబస్తు ఏర్పాటు

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఉయ్యూరుమండలంలో సోమవారం సాయంత్రం కొండ కోనల్లోకురిసిన భారీ వర్షానికి పలుచోట్ల కొండ వాగులు ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొండగోకిరి పంచాయతీలో కురిసిన భారీ వర్షానికి పాతపాడి- రత్నంపేట గ్రామాల మధ్యనున్న కొండవాగు ఉధృతంగా పొంగి ప్రవహిస్తునదంతో ఈ ప్రాంతంలో రాకపోకలు స్తంభించాయి. భారీ వర్షానికి కొండవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడం వల్ల వంతెన కొట్టుకుపోవటంతో రాకపోకలు పూర్తిగా నిలిచాయి. దీంతో ఇటువైపు వారు అటు అటువైపు వారు ఇటు రాలేని పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న కొయ్యూరు సీఐ శ్రీనివాస రావు అటు ఇటు రాకపోకలు సాగించకుండా ఉండేందుకు రహదారి నిర్బంధించారు. అంతేకాకుండా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వాగులోకి ఎవరు దిగకుండా పోలీస్ సిబ్బందిని కాపలా ఉంచారు. వరదలు తగ్గేంతవరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ వంతెన పై నుండి ఎటువంటి రాకపోకలు సాగించరాదని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆర్ అండ్ బి అధికారులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి

ఫిర్యాదు చేసిన మేకల కృష్ణ



**శంఖవరం, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రహదారులు అండ్ భవనాల శాఖకు చెందిన అధికారులపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి శంకవరం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మేకల కృష్ణ ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం మేకల కృష్ణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సెక్షన్, సబ్ డివిజన్ మరియు జిల్లాకు చెందిన ఆర్ అండ్ బి అధికారులపై రాష్ట్ర ఉన్నతాధికారులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రవాణా, రహదారులు అండ్ భవనాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి వారికి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. భారీ టిప్పర్లు అధిక లోడుతో శంఖవరం గ్రామంలో ప్రజా రవాణా రోడ్లను చీల్చుకుంటూ, దుమ్ము,ధూళి మయం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తుండడంతో లారీలను అరికట్టడానికి సామాజిక బాధ్యతతో నేను సుమారు సంవత్సరం కాలం నుంచి పోరాడుతున్నానని అన్నారు. టిప్పర్లు ను అరికట్టాలని సుమారు 9 నెలల కింద ఆర్ అండ్ బి అధికారులకు రిజిస్టర్డ్, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇన్ని నెలలు గడుస్తున్న భారీ టిప్పర్ల పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగ నిర్వహణపై శాఖాపరమైన దర్యాప్తు జరపమని రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఫిర్యాదు పై కూడా న్యాయం జరగకపోతే ఆర్ అండ్ బి అధికారులపై రాష్ట్ర హైకోర్టులో విధి నిర్వహణ లోపాలపై కేసు వేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా రవాణా రోడ్డుపై నిత్యం అధిక బరువు గల లారీలకు సహకరిస్తున్న ప్రతి అధికారిని న్యాయ స్థానంలో నిలబెడతానని మేకల కృష్ణ తెలిపారు.

## ముద్రగడ ను కలిసిన వాసిరెడ్డి జమిల్





**రౌతులపూడి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మాజీమంత్రి వైసీపీ పిఏసి నాయకులు ముద్రగడ పద్మనాభం నివాసంలో వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమిల్ మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం ని, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన వాసిరెడ్డి జమిల్, రౌతులపూడి మండలం వైసిపి నాయకులు ఆధ్వర్యంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ని కలిసి శాలువా, పూలమాలలు వేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలి



కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్...

**ఆలేరు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ లో కల్లుగీతా కార్మిక సంఘం ఆలేరు మండల పదవ మహాసభ పూజారి కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో వెంటనే ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేతివృత్యంలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత కార్మిక వృత్తి అని అన్నారు. కార్మికులకు అత్యంతరం లేక, ప్రమాదం అని తెలిసినా తమ కుటుంబాల జీవనోపాధి కోసం కల్లుగీత మృతిని కొనసాగిస్తున్నారని తెలిపారు. గీత మృతిపై అధికారంలోకి వచ్చిన అన్ని ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపెడుతున్నాయని ఆరోపించారు. గీతా కార్మికులను, వారి కుటుంబాలను ఊట్ల సందర్భంగా మాత్రమే కలుస్తూ, హామీలు ఇస్తూ, ఎన్నికల అనంతరం వారి సంక్షేమం కోసం నిధులు కేటాయించాలనే ఆలోచన కూడా లేకుండా పోయిందని అన్నారు. గీత కార్మిక హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలపై సమరశీల ఉద్యమాలను నిర్మించి, అమర వీరుల స్ఫూర్తితో పాలక ప్రభుత్వం పై గుర్తించేల, గీతా కార్మికులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు అనేక రకాల హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు వాటిని అమలు చేయకపోవడం, కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి గీత కార్మికులపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి, వృత్తిని ఆధునికరించి, కాటమయ్య రక్షణ కవచాలను ప్రతి గీత కార్మికులకి అందజేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు 4000 రూపాయల పెన్షన్ను అందించి, ఉచితంగా ద్విచక్ర వాహనాలను అందించాలని కోరారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించి, వృత్తిలో ప్రమాదానికి గురై మరణించిన సందర్భంలో ఎక్స్గ్రేషియాను 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక వృత్తిలో గాయపడి, మరణించిన కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని మద్యం దుకాణాలలో 25% షాపులను గీతా కార్మికులకు కేటాయించి, ఆఫ్ షాపులను కల్లుగీత కార్మిక సొసైటీలకు అప్పగించాలనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, రాష్ట్ర నాయకులు దూపటి వెంకటేష్, మోరిగాడి చంద్రశేఖర్, జిల్లా నాయకులు సుధాగాని సత్య రాజయ్య, కోరుకొప్పుల కిష్టయ్య, కార్యదర్శి మిట్ట శంకరయ్య, నాయకులు నల్లమాస తులసయ్య, మోరిగాడి రమేష్, బండి రాములు, లోడి చిన్న మల్లయ్య, డొంకెన మహేశ్వర్, మాటూరి కృష్ణమూర్తి, గడ్డమీది సత్తయ్య, దంతూరు వెంకటేష్, దూడల శ్రీనివాస్, కొంచెం కృష్ణమూర్తి, దూసరి ఆంజనేయులు, మురళీధర్, పల్లె రాజాలు, ఘనగాని మల్లేశం, బండి నరేందర్, దూపటి లింగమయ్య, సుధాగాని సురేష్, తండ మధు, యాదగిరి, బండి పాండరి, నామాల కృష్ణమూర్తి, దూసరి గణేష్, తదితరులు పాల్గొన్నారు....

# ఎన్హెచ్-44, సదాశివనగర్ లిమిట్స్ లో స్పీడ్ లేజర్ గన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ప్రాణాలను కాపాడేందుకే వేగ నియంత్రణ ఏర్పాట్లు – నిబంధనలు ఉల్లంఘించిన వారికి స్పీడ్ లేజర్ గన్స్ ద్వారా చాలనాలు సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలతో జారీ చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు. 2024 ఆగస్టు వరకు జిల్లాలో మొత్తం 188 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, 2025 ఆగస్టు వరకు వాటిని 145కి తగ్గించగలిగాం. దీని ద్వారా మొత్తం 22.9% తగ్గుదల నమోదై, అదేవిధంగా మరణాలు 197 నుండి 153కి తగ్గి 22.3% తగ్గుదల నమోదు అయినట్లు తెలిపారు. గాయపడ్డ కేసులు కూడా 181 నుండి 173కి తగ్గగా, గాయపడిన వ్యక్తులు 355 నుండి 298కి తగ్గడం ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణలో గణనీయమైన తగ్గుదల నమోదయిందని అన్నారు. ఇది జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతా చర్యల విజయాన్ని సూచిస్తూ, ప్రజల ప్రాణ రక్షణలో ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాల తగ్గుదలకు ప్రధాన కారణాలు ం ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్లు, హెల్మెట్ %ద% లైసెన్స్ లేని వాహనదారులపై కఠిన చర్యలు, అతివేగంగా ప్రయాణించే వారిపై జరిమానాలు విధించడం అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ , సదాశివనగర్, ఎన్హెచ్-44 వద్ద అయ్యప్ప ఆలయం సమీపంలో స్పీడ్ లేజర్ గన్స్ ను ప్రారంభించారు. జిల్లాలో మొత్తం మూడు స్పీడ్ లేజర్ గన్స్ వాహనదారుల వేగాన్ని నియంత్రించడం కొరకు పనిచేస్తున్నవి. అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను గుర్తించి జరిమానాలు విధించి క్రమంగా వారి వాహణముల వేగనియంత్రణ చేయడం, తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన ఉద్దేశం. ఇకపై ఈ లేజర్ గన్స్ జాతీయ రహదారి (ఎన్ హెచ్-44), జాతీయ రహదారి (ఎన్ హెచ్-161), , రాష్ట్ర రహదారులపై ఉంటాయని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాన్ని, మీ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడుకోండి" అని జిల్లా పోలీసు శాఖ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# మౌలిక సమస్యల పరిష్కారం కోసం , మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం ఆందోళన

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 8. (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నివాసాల మధ్యన నుండి వెళ్తున్న పెద్దమోరీని వెంటనే శుభ్రం చేసి, ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం నాడు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ కార్యాలయం ముందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్న ఈ మున్సిపల్ అధికారులు కనీసం స్పందించకపోవడం సమంజసం కాదని అన్నారు. నివాసాల ప్రాంతాల నుండి వెళ్తున్న పెద్దమోరీలో అనేకమంది నిత్యం వివిధ వ్యర్థపదార్థాలను వేయడం వలన వర్షాకాలంలో ఆ చెత్తంతా ఒకే దగ్గర పోగై దుర్వాసన వెదజల్లుతూ, దోమలకు నివాసంగా మారిందని చెప్పారు. పెద్దమోరి సమీపంలోని నివాసాలకు చెందిన ప్రజలకు దోమల వలన డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు సోకి, ప్రతి నివాసానికి ఇద్దరు నుండి ముగ్గురు వరకు హాస్పిటల్ పాలవుతున్నారని అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్కు వెళ్ళినవారు 50వేల నుండి లక్ష రూపాయల పైగా ఖర్చు చేసి, తమ కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నామనే మానసిక శోభకు గురవుతున్నారని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద మోరిని శుభ్రం చేయకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే మురుగు కాలువను శుభ్రం చేస్తామని హామీ ఇచ్చారు. మురుగు కాలువ వలన ప్రజలు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఎస్కే లతీఫ్, బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి, కాలనీవాసులు




పులుగం బిక్షపతి, ముద్దసాని కల్పన, అరుణ, నాగరాజు, స్వరూప, ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.....

# పొంగూరులో యూరియా వాడకంపై రైతులకి అవగాహన సదస్సు

పి ఎం డి ఎస్ విత్తనాలు వెయ్యండి

యూరియాను తగ్గించండి

పకృతి వ్యవసాయం యూనిట్ ఇంచార్జ్

బాలకిషోర్, వీహెచ్ఏ విజయమ్మ

**మర్రిపాడు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** పొంగూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏఈఓ వెంకటేశ్వర్లు,వీహెచ్ఏ విజయమ్మ,వీఆర్వో రాజశేఖర్, పకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి బాలకిషోర్ పంటలకు యూరియా వాడకంపై రైతులకి అవగాహన సదస్సు నిర్వహించారు సందర్భంగా వీహెచ్ఏ విజయమ్మ మాట్లాడుతూ యూరియా ఎక్కువ మోతాదులో వాడడం ద్వారా నత్రజని శాతం అధికమవడం వల్ల చౌడు భూమి మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్రమంగా నేల మొద్దు బారడంతోపాటు పంటల దిగుబడి కూడా తగ్గుతుంది దీనివల్ల





రైతులు ఎక్కువ శాతం నష్టపోయే అవకాశం ఉందని అన్నారు అదేవిధంగా కార్యక్రమంలో పకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి బాలకిషోర్ మాట్లాడుతూ యూరియా బదులుగా ప్రధాన పంటకు ముందు %ాపీణూ% విత్తనాలు తొలకరి వర్షాలకు ముందు అంటే ప్రధాన పంటకు ముందు 30 రకాల జిలుగులు,జనుములు, పిల్లి పెసర్లు, ఆవాలు, సజ్జలు, రాగులు, మొక్కజొన్న విత్తనాలు, మొదలైన విత్తనాలను వేసుకోవడం ద్వారా నేలలో కర్బన శాతం పెరగడమే కాకుండా , వివిధ రకాల వేరు వ్యవస్థల ద్వారా భూమి బాగా గుల్లబారుతుంది తద్వారా ప్రధాన పంటకు వాడే ఎరువులు మోతాదు తగ్గి పిండి మందుల శాతం సగానికి పైగా తగ్గి రైతులకు అధిక దిగుబడులు సాధించవచ్చు కనుక ప్రతి ఒక్క రైతు పై తెలిపిన పద్ధతులు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఖాదర్ పూర్ ఐ సి ఆర్ పి నవ్య, వెంకట సుధ, రైతులు తదితరులు పాల్గొన్నారు



# ఖాళీ కంచాలతో బిక్షటన

ఉపాధి బకాయిలు చెల్లించాలని కోరుతూ వినూత్న నిరసన

రావికమతం, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్): అనకాపల్లి జిల్లా, రావికమతం మండలం, చీమలపాడు పంచాయతీ పరిధిలో నేరేడు బంధ, అజయ్ పురం,జీలుగులోవా గ్రామాల్లో జూన్ నెల నుండి ఆగస్టు వరకు పనిచేసిన డబ్బులు తక్షణమే బకాయిలు చెల్లించాలని కోరుతూ అజయ్ పురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం,గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఖాళీ కంచాలు పట్టుకొని గ్రామంలో బిక్షటన నిర్వహించారు. ఉపాధి హామీ పథకం చట్ట ప్రకారంగా 15 రోజులు లోపు పేమెంట్లు చెల్లించాలని, పనిచేసిన వారందరికీ పేస్లిప్స్ ఇవ్వాలని రెండు పూటల పనిచేయాలని నిబంధనలను రద్దు చేయాలనిడిమాండ్ చేసారు. ప్రతి 15 రోజులకి ఒకసారి ఉపాధి పథకం బకాయిలు ఇవ్వకపోవడంతో వైద్యానికి ఇతర రోజువారీ ఖర్చులు కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు ఆశ్రయించవలసి వస్తుందని వాపోయారు. నాన్ షెడ్యూల్ గిరిజన ప్రాంతాల్లో కొండ ఆనుకొని జీడి మామిడి తోటలు వేసుకుని జీవనం సాగిస్తూ ఉన్నారు. జీడి తోటలో తప్పులు నరికేందుకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలనిడిమాండ్ చేసారు.ఒక ఎకరజీడి మామిడి తోటకి జంగిల్ క్లియరెన్స్ చేయాలంటే రూ.30వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని అదే ఉపాధి హామీ పథకం వర్తింపచేయాలని కోరారు. చేసిన పనులకు బకాయిలు చెల్లించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని, వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే. గోవిందరావు,గిరిజన సంఘం మండల నాయకులు వంతల చిరంజీవి,పాంగి సూరిబాబు, పాంగి శ్రీరామ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కే.జి.వి.లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం





## ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి

**పుల్లలచెరువు సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పుల్లల చెరువు మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఆ పాఠశాల ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి.సత్కరించి, వారి అహర్నిశ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు. అలాగే మనం మాజీ రాష్ట్రపతి మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ప్రిన్సిప ఉపాధ్యాయులు స్టూడెంట్స్ కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ అయిన లిల్లీ ప్రకాష్ వాణి కి పూల బుకె ఇచ్చి సెలవా కప్పి సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అనంతరం విద్యార్థుల సమావేశంలో ఉపాధ్యాయులకి పాటల పోటీలు ఆటల పోటీలు వివిధ పోటీలునిర్వహించారు అనంతరం గెలిచిన వారికి ప్రైస్ గిఫ్ట్ లు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ మన సమాజంలో గురువుకు విశిష్ట స్థానం ఉంది. తల్లిదండ్రులు తర్వాత గురువును పూజిస్తాం. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారూ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సర్వేపల్లి రాధాకృష్ణ దేశ రాష్ట్రపతిగా ఉపరాష్ట్రపతిగా ఎన్నో సేవలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన ఆయనకు మనం రుణపడి ఉన్నామని గురువులను గౌరవిస్తే యువకులు భవిష్యత్తు బాగుంటుందని అన్నారు ఉపాధ్యాయులు శ్రమించి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని,విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి,అకుంఠిత దీక్షతో పనిచేస్తూ ఉపాధ్యాయులు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు..మారుతున్న కాలంతో పాటు నూతన పద్ధతులు అవలంబిస్తూ విద్యార్థుల చదువు, నడవడికలో మార్పు తేవాలని,అన్నారు.నేడు ప్రభుత్వం కూడా విద్యాభివృద్ధికి పెద్దఎత్తున నిధులు ఖర్చు పెడుతుందని,మెగా డి.యస్.సి నిర్వహించి వేల మందిని టీచర్లు గా నియమిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఉపాధ్యాయులు స్టూడెంట్స్ తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర . మాల మహానాడు.






**సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు కాకినాడ లో రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం మరియు మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యం లో %ూజ% వర్గీకరణ కు వ్యతిరేఖంగా మరియు %ూజ% ల పై జరుగుచున్న దాడులకు నిరసన గా జరుగుచున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కుప్పం నుండి కాకినాడ చేరుకుంది. ఈ సందర్భం గా ఉమ్మడి జిల్లా మాల మహానాడు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా పండు అశోక్ కుమార్, తుళ్ళిబిల్లి అశోక్ కుమార్, డా. చెన్న కేశవులు మాట్లాడుతూ తప్పుడు లెక్కలతో %ూజ% వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధం గా చేసినందుకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, మూలే మేఘరాజు, లింగం శివ, బుంగ సతీష్, జల్లి శ్రీనివాసరావు,%ూజ% కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లా బత్తుల అప్పారావు, మురారి రవికుమార్, సాధనాల రాజు, బత్తుల రాంజీ కుమార్, దడాల బుజ్జి బాబు, మెండి డేవిడ్ అంబెద్కర్, సాపే రమేష్ తదితరులు పాల్గొన్నారు

### పార్టీకి కృషి చేసిన వారికే

# ప్రాధాన్యత : కిడారి శ్రావణ్ కుమార్



**మన్యం జిల్లా, సీతంపేట, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** పాలకొండ నియోజకవర్గం లోని సీతంపేట మండల కేంద్రంలో నియోజక వర్గం ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% పార్టీ బలపడేందుకు శ్రమించిన, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత కలుగుతుందని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి స్థాయిలోనూ కార్యకర్తలు నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, గిరిజనుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే మండల కమిటీలు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ కి పంపించాల్సిందిగా కోరారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు కర్ణనే అప్పలనాయుడు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్ అసెంబ్లీ వెళ్లకుండా వీధి నాటకాలతో ప్రయోజనం లేదు

నమ్మి ఓట్లేసిన ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని ప్రతిపక్ష పార్టీ నేత వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్లాలని, నియమావళి ప్రకారం అధికారికంగా విపక్ష హోదా వైసీపీకి రాదని తెలసి కూడా అసెంబ్లీ రాకుండా వీధి నాటకాలు ఆడటం సరికాదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమౌతున్న నేపథ్యంలో ప్రభుత్వంపై వైసీపీ చేసిన విమర్శలకు సమాధానాలు రాగబట్టుకునే అవకాశం ఉంటుందన్నారు.

**నమ్మి ఓట్లేసిన ప్రజలకు సమాధానం చెప్పాలి...**

అసెంబ్లీకి వెళ్లక పోతే నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యులు, అధినేత జగన్‌పై ఉందని బాలాజి చెప్పారు. ఏ రాజకీయ పార్టీ యైనా ఒకవైపు ప్రజల్లోకి వెళ్లి తన ఉనికిని చాటుకోవాల్సిన అవసరం, మరోవైపు అసెంబ్లీ కార్యక్రమాల్లో హాజరు కావాల్సిన బాధ్యత కూడా ఉంటాయని తెలిపారు. ఈ రెండు అవకాశాల్లో ఏదైనా సరిగ్గా ఉపయోగించకపోతే వైసీపీకి భవిష్యత్తులో మరింత నష్టమే మిగిలే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై చర్చిద్దాం, మీకు కావాల్సినన్ని గంటలు మైక్ ఇస్తామని పలువురు పెద్దలు సూచిస్తున్నా,బయట సాక్షి టీవీ, సాక్షి పేపర్లలో మాత్రమే ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేసుకోవడం అలవాటుగా మారందన్నారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించడానికి సాకులు చెబుతున్నారని, అవకాశం లేని ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అడ్డగోలుగా వాదిస్తున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి, ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి అసెంబ్లీయే సరైన వేదిక అని గుర్తుంచుకోవాలని కోరారు. వ్యక్తిగత అహంకారాలను పక్కన పెట్టి సభకు హాజరై ప్రజల కోసం గళమెత్తితేనే ప్రజలకు న్యాయం చేసిన వారౌతారని హితవు పలికారు.



# అర్ధ గౌరవ కవితా రవి..

భారవి : 'పురా కవీనాం గణనా ప్రసంగే / కనిష్ఠికాధిష్ఠిత కాళిదాసః' క్రీ.శ. 5వ శతాబ్దంలో కవీ, మహాకవీ కాళిదాసు ఒక్కడే. అనంతరం కాలంలో కవి భారవి %-% 'కిరాతార్జునీయం' అనే మహాకావ్యం రాసి మహాకవిగా పరిగణింపబడినాడు. 'ఉపమా కాళిదాసస్య భారవే రర్థగౌరవమ్' అనే శ్లోకపంక్తిని బట్టి ఉపమాలంకార ప్రయోగంలో కాళిదాసూ, అర్థగౌరవంలో భారవీ సాటిలేని సుప్రసిద్ధులనీ అర్థం. అర్థవంతమైన కొద్ది పదాలతోనే గొప్ప భావాన్ని ప్రకటించడం 'అర్థ గౌరవం'! భారవి-ప్రాంతం: భారవికి ముని మనుమడైన కవి దండి రచించిన 'అవంతీ సుందరి' కథ ద్వారా కవి భారవి బ్రాహ్మణుడనీ, కౌశిక గోత్రీకుడనీ, కాంచీపుర ప్రాంత 'అచలపురం' నివాసి అనీ, పండిత నారాయణస్వామి పుత్రుడనీ తెలుస్తున్నది. భారవి కాలం: క్రీ.శ.634లో రాజు రెండవ పులకేశి 'ఐహోళె' (కర్ణాటక)లోని మేగుటి జైన దేవాలయం దగ్గర ప్రాచీన కన్నడ లిపిలో వేయించిన సంస్కృత శాసనంలో %-% ఆ శాసన రచయిత, కవి రవికీర్తి తాను కవితా నైపుణిలో, కీర్తిలో కాళిదాసూ, భారవిలతో సమానుడననీ చెప్పుకున్నాడు. పశ్చిమ గంగవంశరాజు దుర్వినీతుడి ఆస్థానంలోనూ, పల్లవరాజు సింహవిష్ణు (క్రీ.శ. 556-590) ఆస్థానంలోనూ భారవి ఉండేవాడనీ చారిత్రికాధారాలు చెప్తున్నాయి. కనుక పైన ఉదాహరించిన శాసనాది ఆధారాలతో కవి భారవి క్రీ.శ.6వ శతాబ్దం వాడని చెప్పవచ్చు. కౌమారంలోనే అర్థగౌరవ కవితాగరిమ: భారవి కౌమార దశ నుంచే అర్థవంత శ్లోకాలు రాస్తూ పండిత ప్రశంసలు పొందుతుండేవాడు. భారవి తండ్రి మాత్రం చిన్నవాడైన తన కొడుకు రాసే కవిత్వం మెచ్చుకోదగినది కాదనీ పండితులకు చెప్పడంతో తండ్రిపై భారవి కోపం పెంచుకొని బండరాయితో మోదాలనుకుంటాడు. అయితే చిన్ననాడే మెచ్చుకుంటే గర్వం పెరిగి, కవిగా పెరగడం ఆగిపోతుందనీ మెచ్చుకోవడం లేదనే తండ్రి మనసులోని మాటను తెలుసుకొని భారవి-తండ్రి పాదాలపై పడి క్షమించమనీ, తన తప్పుకూ శిక్ష విధించమంటాడు. అప్పుడు తండ్రి-భారవిని అత్తవారింట ఆరు నెలలు గడిపి రమ్మనీ, అదే శిక్ష అంటాడు. భారవి భార్యతో అత్తవారి ఊరికి పయనమవుతాడు. భారవికి %-% అత్తవారింట మొదటి నెలవరకూ రాచమర్యాదలందుతాయి. ఆ తర్వాతే పశువులను మేపుకు రావడం, ఆ పశువుల పాకను శుభ్రం చేయడం వంటి చిన్న పనులు చేయమనీ ఆజ్ఞాపింపులు మొదలవుతాయి. భార్య చినిగిన వస్త్రాలతో ఉండటం చూడలేక భారవి ఒక తాటాకుపై శ్లోకం వ్రాసి, ఆ ఊరి షావుకారుకు చూపించి కావలసినవి కొని తెచ్చుకొమ్మంటాడు. షావుకారు శ్లోకం చదివి, ఆమెకు ధనమిచ్చి పంపిస్తాడు. ఎదురుగ ఎపుడూ ఆ శ్లోకం కనిపించేట్లు ఇంటి గోడకు తగిలిస్తాడు. కొద్దిరోజులకు అయిదేళ్ళ కొడుకు బాధ్యతను భార్యకప్పగించి ఆ షావుకారు వ్యాపార నిమిత్తం దేశాంతరం వెళతాడు. పదేళ్ళ తర్వాత స్వదేశానికి ప్రయాణమై అర్ధరాత్రి ఇల్లు చేరుకుంటాడు. లోపల యువకుడు పడుకొని ఉండటం చూసి, భార్య శీలాన్ని శంకించి, శిక్షించడానికి తొందరపడి ముందుకుపోబోతాడు. గోడపైన శ్లోకాన్ని చూసి ఆగిపోయి నిదానపడి భార్యను నిద్రలేపి, ఆ యువకుడు కొడుకని తెలుసుకొని ప్రేమగా దగ్గరికి తీసుకుంటాడు. శ్లోకంతో తన కుటుంబాన్ని కాపాడిన కవి భారవిని మరునాడు తమ ఊరికి రప్పించి, ధనకనకాదులతో ఘన సన్మానం చేసి పంపిస్తాడు. ఆ షావుకారు కుటుంబాన్ని కాపాడిన, భారవి అర్థగౌరవ శ్లోకం ఇది %-% 'సహసా విదధీతన క్రియా మవివేకః పరమాపదామ్ పదమ్/ వృణతే హి విమృశ్య కారిణం గుణాలుబ్ధాః స్వయమేవవ సంపదః'- ఆలోచన లేకుండా తొందరపడి ఏ పనీ చేయరాదు. అది అనేక ఆపదలకు కారణమవుతుంది. వివేక కార్యశీలురనే సంపదలు తామే వచ్చి చేరుతాయి అని అర్థం. (ఈ శ్లోకం 'కిరాతార్జునీయం' రెండవ సర్గలో 30వ శ్లోకంగా కనిపిస్తుంది) మహాకావ్యం- 'కిరాతార్జునీయం': కవి భారవి %-% రాజాస్థాన కవిగా కుదురుకున్న తర్వాతే 'కిరాతార్జునీయం' మహా కావ్యాన్ని ప్రారంభించి ఉంటాడు. ద్వైతవనంలో ద్రౌపదీ సమేతులై వనవాసం చేస్తున్న పాండవుల వద్దకు వ్యాసమహర్షి వచ్చి పాశుపతాస్త్ర సంపాదన ఆవశ్యకతను చెప్పి శివుని గురించి తపస్సు చేసి సంపాదించుకొమ్మని ఉపదేశించి వెళ్లడం, ధర్మరాజు అనుమతితో అర్జునుడు హిమాలయాలకు వెళ్ళి తపమొనర్చి శివానుగ్రహంతో పాశుపతాస్త్రాన్ని పొంది తిరిగిరావటం ఇది వ్యాస మహా భారతం వన పర్వంలో ఉన్న చిన్న కథ. భారవి %-% ఈ చిన్న కథను తీసుకొని మహాకావ్యోచిత వర్ణనలతో వేయికి పైగా శ్లోకాలతో 'కిరాతార్జునీయం' పేరిట 18 సర్గల మహా కావ్యాన్ని బట్టి 1, 2, 3 సర్గలను ఒక భాగంగా చూడవచ్చు. ఇందులో క్షత్రియోచిత ధర్మాలూ, రాజనీతి గురించీ విలువైన శ్లోకాలున్నాయి. 'శ్రియః కురూణామధిపస్య పాలనీం/ ప్రజాసు వృత్తిం యమయుంత వేదితుమ్' (1-1) అంటూ వనేచర గుప్తచరుడి మాటతో ఈ కావ్యం ఆరంభమవుతుంది. దుర్యోధనుడిరాజ్య పాలననూ కపట ప్రవర్తననూ తెలుసుకోవడానికి ధర్మరాజు హస్తినకు పంపిన వనేచర గుప్తచరుడు వచ్చి, తాను తెలుసుకున్న సమాచారాన్నంతా నివేదించి వెళ్లిపోతాడు. తర్వాత విచారగ్రస్త ద్రౌపది ధైర్యంగా ధర్మరాజుకు క్షత్రియోచిత ధర్మాలు చెప్తూ శాంతిని వదిలి పరాక్రమంతో శత్రు సంహారం చేయుమంటూ 'లక్ష్మీస్త్వాం సమభ్యేతు భూయః' (1-46) నీవు మళ్ళీ పూర్వ రాజ్యలక్ష్మిని పొందెదవు గాక అని కోరుకుంటుంది. (భారవి ఇందులోని ప్రతి సర్గాంత శ్లోకంలోనూ 'లక్ష్మి' పదం వచ్చేలా రచించాడు) తర్వాత భీముడూ శాంత స్వభావుడైన ధర్మరాజుకు క్షత్రియోచిత ధర్మాలు విన్పిస్తూ యుద్ధోన్ముఖుడిగా చేయాలని ప్రయత్నిస్తాడు. ధర్మాలన్నింటినీ తెలిసిన ధర్మరాజు %-% యుద్ధానికి సమయం రాలేదనీ 'సహసా విదధీత న క్రియామ వివేకం%%' (2-30) ఆలోచించకుండా తొందరపడి ఏ పనీ చేయరాదనీ, వివేక కార్యశీలురనే సంపదలు స్వయంగా వచ్చి చేరుతాయనీ ద్రౌపదీ, భీమ సేనులను సమాధానపరుస్తాడు. ఇంతలో వ్యాసమహర్షి వచ్చి, ధర్మరాజుతో పరాక్రమించడంతో రాచ్యప్రాప్తి కలుగుతుందని చెప్పి తపస్సుతో అలౌకిక అస్త్రాలు సంపాదించమని అర్జునుడికి ఇంద్రమంత్రోపదేశం చేసి, హిమాలయాలకు తొందరగా చేరడానికి సహాయకుడిగా యక్షుడిని నియోగించి ఆ మహర్షి వెళ్లిపోతాడు. అర్జునుడు అన్న ధర్మరాజు అనుజ్ఞతో, భార్య ద్రౌపది ప్రేమాభిరామ నయనయుగళ వీక్షణాన్ని 'చద్ది'గా గ్రహించి, యక్షుడు మార్గం చూపుతుండగా తపస్సుకై హిమాలయాలకు బయల్దేరుతాడు. ఇక 4వ సర్గ నుండి 11వ సర్గ వరకూ మరో భాగంగా చూడాలి. మహా కావ్య వర్ణనలు ఇందులో ఉన్నాయి. భారవి ఊహాశాలిత్వ ప్రతిభ, భావనాశక్తి ఇందులో కనిపిస్తుంది. పచ్చని పంట పొలాలూ, వ్యవసాయదారులున్న ప్రదేశాన్ని



చేరుకున్న అర్జునుడికి 'వినమ్రశాలి ప్రసవౌఘశాలినీ.. ఉపాయనీ భూత శరద్గుణశ్రియః (4-2) హరిత గ్రామ సీమలు శరదృతు సంపదను బహుమతిగా ఇస్తున్నట్టుగా ఉన్నాయని వర్ణిస్తాడు భారవి. ఇట్లా పొలాలూ, పంట కాపు కాంతలూ, ఆలమందలూ, పెరుగు చిలుకుతున్న గొల్ల భామలున్న గ్రామ సీమలనూ, గ్రామోప సీమలను దర్శిస్తూ దాటుతూ సూర్యుడిని కప్పివేసేంత ఎత్తయిన హిమాలయాలకు అర్జునుడు చేరుకుంటాడు. 'తపన మండల దీపిత మేకతః.. శివమివానుగతం గచ చర్మణా' (5-2) ఒకవైపు సూర్యకాంతిలో ప్రకాశిస్తూ, మరోవైపు రాత్రి చీకటి ఆవరించినట్లు ఉండి గజ చర్మాన్ని ధరించిన శివుని వలె హిమ పర్వతం ఉన్నదని వర్ణించాడు భారవి. కైలాస పర్వత పరిసరాల వర్ణన చేస్తూ భారవి %-% 'ఉత్ఫుల్లస్థలనవినీ.. కనకమయాత పత్ర లక్ష్మీమ్' (5-39) మిక్కిలిగ వికసించిన స్థల పద్మవనం నుంచి గాలిచే ఎగురగొట్టబడిన పుప్పొడి నింగిలో గుండ్రంగా తిరుగుతూ ఆ ప్రాంతంలో స్వర్ణఛత్ర శోభవలె ఉందనీ అద్భుత భావన చేశాడు. దీనితో 'ఆత పత్ర భారవి' పేరునూ పొందాడు. హిమాలయాల ప్రాంతంలో చంద్రోదయవర్ణన చేస్తూ.. 'సంవిధాతు మభిషేకముదాసే.. సోత్పలో రజత కుంభః ఇవేందుః' (9-32) మన్మథాభిషేకం చేయడానికి యామినీ వనిత, ప్రకాశ కిరణ జలాలతో నింపి, పరిమళం కోసం నల్ల కలువను అందులో ఉంచి, పైకెత్తిన వెండి కలశం వలె చంద్రుడు భాసిల్లాడు' అని చంద్రునిలోని మచ్చను నల్ల కలువతో భారవి మహాద్భుతంగా పోల్చినాడు. అర్జునుడి తపస్సుకనుకూలమైన ఇంద్రకీలాద్రి చూపి యక్షుడు వెళ్లిపోతాడు. అర్జునుడు ఇంద్రుని గురించి కఠోర తపస్సు మొదలుపెడుతాడు. ఇంద్రుడు అర్జునుడి నియమ నిష్ఠను పరీక్షించడానికి అప్సరసలనూ, గంధర్వులనూ భూలోకానికి పంపుతాడు. వాళ్ళు అర్జునుడు తపస్సు చేస్తున్న ప్రదేశానికి వచ్చి అతడిని ప్రలోభపరచడానికి వన విహారం, పుష్పాపచయం, జలక్రీడలు, శృంగారలీలలు మున్నగునవి చేస్తారు. భారవి కావ్యోచిత వర్ణనలన్నీ %-% అంటే సూర్యోదయ, చంద్రోదయాది వర్ణనలూ, నదీవర్ణనలూ, శరత్, వర్ష, వసంత, గ్రీష్మ, హేమంతాది ఋతువర్ణనలూ అద్భుతంగా చేశాడు. అప్సరసలు అర్జునుడి ముందు మన్మథావస్థల్ని ప్రదర్శించి ఎంత ప్రయత్నం చేసినా అతడిని కించిత్ ప్రలోభపెట్టలేక విఫలమవుతారు. అప్సరసలూ, గంధర్వులూ తిరిగి వెళ్లిపోయి ఇంద్రుడికి రాజర్షి అర్జునుడి విషయం విన్నవిస్తారు. అప్పుడు ఇంద్రుడు వృద్ధముని వేషంలో వచ్చి అర్జునడితో తపస్సు మాన్పించాలని చూస్తాడు. కానీ అతడి తపస్సు వెనుక దృఢ నిశ్చయం విని, నిజరూపం చూపి శివుడి గురించి తపస్సు చేయమని చెప్పి వెళ్లిపోతాడు. ఇక ఇందులో 12వ సర్గ నుండి 18వ సర్గ వరకూ శివుని గురించి అర్జునుడి మహా తపస్సూ, వారి మధ్య యద్ధమూ శివుడు ప్రసన్నుడై పాశుపతాస్త్ర ప్రదానం చేయడం ఈ మూడవ భాగంలో ఉంది. అర్జునుడు సూర్యుడికెదురుగా ఒంటికాలితో నేలపై నిలిచి శివతపస్సు ప్రారంభిస్తాడు. సిద్ధ తాపసులు శివుడికి ఈ విషయం నివేదించగా %-% నరనారాయణుల్లో నరుడే అర్జునుడని చెప్పి తన ప్రమథ గణాలను కిరాత సేనలుగా ముందు పంపించి తాను కిరాత వేషంలో వచ్చేస్తాడు. తన తపస్సుకు భంగం కలిగిస్తున్న మూకాసురుడనే వరాహంపై అర్జునుడు బాణం వేస్తాడు. అదే సమయానికి కిరాత వేషధారి శివుడూ బాణం వేస్తాడు. వరాహం నేల కూలుతుంది. దానిని సంహరించింది తామేననీ ఇద్దరి మధ్యా యుద్ధం మొదలవుతుంది. ఆ యుద్ధంలో అర్జునుడి అమ్ముల పొదులు శూన్యమై, ఆయుధాలు విఫలమవుతాయి. అర్జునుడు, శివుడి మధ్య మల్లయుద్ధం మొదలవుతుంది. శివుడి ఎదపై అర్జునుడు పిడికిళ్లతో చరుస్తాడు. గాలిలో ఎగిరిన శివుడి పాదాలను పట్టుకొని నేలకు కొట్టాలని ప్రయత్నిస్తాడు. అలిసిపోని అర్జునుడి పరాక్రమానికి శివుడు సంతోషించి నిజరూపం ధరించి అర్జునుడిని కౌగిలించుకొని, ఆతడి తపోదీక్షకు ప్రసన్నుడై పాశు పతాస్త్రాలతో పాటు ధనుర్వేదం ప్రసాదిస్తాడు. లోక పాలకులు విజయ ప్రదాలైన తమ అస్త్రాలను ప్రసాదిస్తారు. 'వజ్ర జయరిం పులోకం.. ధృతగురుజయ లక్ష్మీర్ధర్మసూనుం ననామ' (18-48) అర్జునుడు విజయలక్ష్మిని పొంది వచ్చి, అన్న ధర్మరాజుకు నమస్కరించాడు అనే శ్లోకంతో ఈ 'కిరాతార్జునీయం' మహాకావ్యం సంపూర్ణం అవుతుంది. భారవి రచించిన ఈ 'కిరాతార్జునీయం' మహాకావ్యం మరో మహా కవిని సృష్టించింది. అతడే మాఘ మహాకవి. భారవి ప్రభావంతోనే 'శిశుపాలవధమ్' కావ్యాన్ని మాఘుడు రాశాడు. మహా కవి కాళిదాసుతో పాటు భారవి %-% సంస్కృత సాహిత్య కావ్య సంవిధాన నిర్మాత అయినాడు!! అప్సరసలూ, గంధర్వులూ తిరిగి వెళ్లిపోయి ఇంద్రుడికి రాజర్షి అర్జునుడి విసయం విన్నవిస్తారు. అప్పుడు ఇంద్రుడు వృద్ధముని వేషంలో వచ్చి అర్జునడితో తపస్సు మాన్పించాలని చూస్తాడు. కానీ అతడి తపస్సు వెనుక దృఢ నిశ్చయం విని, నిజరూపం చూపి శివుడి గురించి తపస్సు చేయుమని చెప్పి వెళ్లిపోతాడు.

# ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుంది

ఎరువులు,విత్తనాలు రైతు సేవ కేంద్రంలో తక్షణమే అందుబాటులో ఉంచాలి:

-మండల పార్టీ అధ్యక్షుడు, కొర్ర సూర్యనారాయణ



**అనంతగిరి, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని వ్యవసాయం ప్రారంభ సమయానికి విత్తనాలు, ఎరువులు రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచడంలో వైఫల్యం అయిందని కూటమి ప్రభుత్వానికి అనంతగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ విమర్శించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాలు మేరకు అనంతగిరి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి శ్రేణులతో సమావేశమైన మండల పార్టీ అధ్యక్షులు కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు అండగా ఉంటామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఆలోచించట్లేదని అన్నారు. తక్షడమే రైతు సేవ కేంద్రంలో ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉన్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, రైతులకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, సెప్టెంబర్ 9వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న నిరసన ర్యాలీ కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# అనంతగిరి కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**అనంతగిరి, సెప్టెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ బిల్డింగ్ కళాశాల తరగతి గదుల కొరతను గురించి స్థానిక అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం చూపించి, విద్యార్థుల పరిస్థితిని గురించివివిధ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు వివరించారు, అలాగే విద్యార్థిని విద్యార్థులు కలిసి వినతి పత్రం అందజేశారు, కళాశాల విద్యార్థుల హాస్టల్ క్లాసు రూమ్స్ యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించ వలసినదిగా కోరుతూ కళాశాల విద్యార్థుల తరపున అరకు జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు బి. చంటి బాబు, ఆదివాసీ పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు సోమేల స్వామి పలు సమస్యలను చూపించి వివరించడం జరిగింది, కాలేజ్ క్లాస్ రూమ్స్ మరియు వసతి గృహాల ఏర్పాటు గురించి సందర్శించి తెలుసుకున్న శాసనసభ్యులు తక్షణమే విద్యార్థుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని ఆయన మాటల్లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల ఎంపీపీ శెట్టి నీల వేణి,అరకు జై భారత్ నేషనల్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులుబి.చంటిబాబు,అనంతగిరి మండలంఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షులు సోమేల స్వామి,వివిధ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు





**చిలకలూరిపేట సెప్టెంబర్ 08 ( అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ పట్టణ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా చిలకలూరిపేట పట్టణ బీసీ సెల్ కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చిలకలూరిపేట పట్టణ బీసీ సెల్ విభాగ కమిటీ అధ్యక్షులుగా అవ్వారు లక్ష్మణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శిగా యలగాల వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యక్షులు గా మోదుకూరి వేంకట శివరామ్, శిరమా శ్రీనివాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, మురుకొండ మల్లి బాబు క్లస్టర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొనడం జరిగింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559